APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి 2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 21- 08- 2025 | సంపుటి : 16 | సంచిక : 1 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



# జేపీసీకి జైలు నేతల బిల్లు!

- తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం
- కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
- బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు
- ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన



**ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్** 2 లో..

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**
తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా.. కీలకమైన బిల్లును అమిత్‌షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్య మంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్టుకు ముందే తాను తన పదవికి

మిగతా 2వ పేజీలో..

# యూరియా ఇచ్చిన వారికే మద్దతు

**ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు**

- కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు
- మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము
- యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం
- అయినా పార్టీలో ఆలోచించి నిర్ణయిస్తాం : కెటిఆర్



**యూరియా కొరత తీర్చండి**
- లేకుంటే రైతులతో కలసి ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక

2 లో..

**హైదరాబాద్-నీలగిరివార్త :**
ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటివరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందువల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామనిబిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నులయూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండియా కూటమికి మద్దతు ఇస్తామన్నారు. బీఆర్ఎస్ అనేది సర్వ స్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు. మాకు ఢిల్లీలో ఆజ్ఞపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటివరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టినవ్యక్తి అయితే

మిగతా 2వ పేజీలో..

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా

మిగతా 2వ పేజీలో..



## ఢిల్లీ సీఎంపై వ్యక్తి దాడి!

- హస్తినలో అనూహ్య ఘటన
- సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
- సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టిన యువకుడు
- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి
- పోలీసుల అదుపులో నిందితుడు
- రాజ్‌కోట్ వాసిగా గుర్తింపు

2 లో..



## పోలీసుల అదుపులో మావోయిస్ట్ నేతలు

- రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత ఒకరు

తెలంగాణ పోలీసులు మావోయిస్టులకు గట్టి షాక్‌ఇచ్చారు. మావోయిస్టు కీలక నేతలు ఇద్దరు తాజాగా పోలీసుల వలలో చిక్కారు.

2 లో..



## మేడారం జాతరకు రూ.150 కోట్లు



## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

- నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు.

2 లో..



## వైన్స్‌కు టెండర్లు!

## సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

- త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం
- మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్ - నీలగిరివార్త :**
సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం

మిగతా 2వ పేజీలో..

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాజీవ్‌గాంధీ వల్లే ఐటీరంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు– పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో

మిగతా 2వ పేజీలో..

## హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం

- ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో బురిడీ
- సుమారు 850 కోట్లు వసూలు చేసినట్లు గుర్తింపు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
హైదరాబాద్‌లో మరో భారీ ఇన్వెస్ట్‌మెంట్ స్కాం వెలుగుచూసింది. మాదాపూర్‌లో ఆధారంగా పనిచేసిన ఏవి సొల్యూషన్స్ , ఐఐటి క్యాపిటల్స్ పేరుతో పెట్టుబడిదారులను మోసగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. సమాచారం ప్రకారం, 3200 మందికి పైగా

మిగతా 2వ పేజీలో..

## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

- జీవితాంతం అందుకోసం కష్టపడ్డ మహనీయుడు
- రతన్ టాటా ఆలోచనలకు సజీవ రూపం ఇన్నోవేషన్ హబ్
- రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త :**
రతన్ టాటా భరత జాతి ముద్దుబిడ్డ అని, దేశం కోసం తపించిన మహానుభావుడని ఏపీ సీఎం చంద్రబాబు కొనియాడారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కలసి ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. 'దేశానికి ఏదైనా చేయాలని రతన్‌టాటా నిరంతరం తపించేవారని అన్నారు. సమాజసేవకు ఆయన జీవితాంతం కృషి చేశారు. ప్రతిఒక్కరూ డబ్బు సంపాదించాలనే చూస్తారు. ఆయన మాత్రం సంపాదించిన డబ్బును సమాజానికి తిరిగిచ్చేవారు. రతన్‌టాటా ఆలోచనలు సజీవంగా ఉంచాలని ఇన్నోవేషన్ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఎంటర్‌ప్రెన్యూర్ రావాలనేదే నా నినాదం. గతంలో ప్రతి ఇంటి నుంచి ఒక ఐటీ– ఉద్యోగి

మిగతా 2వ పేజీలో..

## ప్రభుత్వ ఉద్యోగుల బస్సు పోరు!

- రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యోగులు కన్నెర్ర
- పెండింగ్ పీఆర్సీ, పెండింగ్ డీఏలపై భారీ ఉద్యమం
- సెప్టెంబర్ 8 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్త బస్సు యాత్ర
- నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అక్టోబర్ 12న ఛలో హైదరాబాద్
- ఉద్యోగుల 63 డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**
ప్రభుత్వ ఉద్యోగులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. తమ సమస్యలు అపరిష్కృతంగా ఉంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై భారీ ఎత్తున ఉద్యమానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా కార్యాచరణ ప్రకటించి సమరభేరి మోగించారు. భారతదేశంలోనే తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు భారీగా పేరుకుపోయాయి. ఊహించని రీతిలో సమస్యలు పెండింగ్‌లో ఉండడమే కాకుండా చెల్లించాల్సిన వాటిని కూడా చెల్లించకపోవడంతో తెలంగాణ ప్రభుత్వంపై ఉద్యోగులు కన్నెర్ర చేస్తున్నారు. దేశంలోనే అత్యధికంగా ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండగా వేతన సవరణ సంఘం, బిల్లులు పెండింగ్ వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కలు వేస్తోంది. చర్చలు, కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్న

మిగతా 2వ పేజీలో..

## త్వరలో మరిన్ని డీఐ పోస్టుల భర్తీ

- వైద్యారోగ్యశాఖమంత్రి దామోదర



**హైదరాబాద్- నీలగిరివార్త :**
త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులతో బుధవారం

మిగతా 2వ పేజీలో..

# ఆన్‌లైన్ గేమ్‌లకు ఇక చెక్

**లోక్‌సభలో బిల్లు ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలు పెచ్చు మీరిన వేళ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు - 2025'ను కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రధాన లక్ష్యం.. ఈ - స్పోర్ట్స్, సోషల్ గేమ్స్‌కు ప్రోత్సాహం, ఆన్‌లైన్ మనీ గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. అలాగే యువత, కుటుంబాలను ఆర్థిక, మానసిక, సామాజిక ముప్పుల నుంచి రక్షించడమే లక్ష్యంగా ఈ బిల్లును తీసుకు వస్తున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, ఫాంటసీ స్పోర్ట్స్, రమ్మీ, పోకర్ వంటి గేమ్స్‌పై నిషేధం విధిస్తారు. ఈ - స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుంది.

# పోలీసుల అదుపులో మావోయిస్ట్ నేతలు

- రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత ఒకరు

**హైదరాబాద్-నీలగిరివార్త :** తెలంగాణ పోలీసులు మావోయిస్టులకు గట్టి షాక్ ఇచ్చారు. మావోయిస్టు ఉద్యమంలో కీలక స్థానంలో ఉన్న ఇద్దరు ముఖ్య వ్యక్తులు తాజాగా పోలీసుల వలలో చిక్కారు. అందులో రాష్ట్ర కమిటీ సభ్యురాలు సునీత ఒకరు. ఆమె మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ భార్యగా గుర్తించారు. సుదీర్ఘకాలంగా అజ్ఞాతంలో ఉంటూ పార్టీ కార్యక్రమాలను నడిపిస్తున్న సునీత అరెస్టు మావోయిస్టు నేతృత్వానికి పెద్ద దెబ్బగా పోలీసులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా మరో మావోయిస్టు నాయకుడు చెన్నూరి హరీష్ కూడా స్వచ్ఛందంగా లొంగిపోయాడు. మావోయిస్టు కదలికలు ఎక్కువగా ఉన్న తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ పరిణామం పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. ఆయన లొంగిపోవడమే కాకుండా, ఇప్పటి వరకు మావోయిస్టుల కార్యకలాపాలపై తనకు తెలిసిన విషయాలను అధికారులకు వెల్లడిస్తున్నట్లు సమాచారం.

# జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

- నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

**హైదరాబాద్ - నీలగిరివార్త :** కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది.

# ప్రభుత్వ ఉద్యోగుల బస్సు పోరు!

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రభుత్వ ఉద్యోగులు పోరుబాటకు సిద్ధమయ్యారు. ప్రభుత్వ తీరుపై తీవ్ర అసహనంలో ఉన్న ఉద్యోగులు సమావేశమై భారీ కార్యాచరణ సిద్ధమయ్యారు. హైదరాబాద్ నాంపల్లిలోని టీఎన్‌జీఓ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ సమావేశమైంది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హాజరై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమస్యల పరిష్కారంపై ఇప్పటి వరకు వేచి చూశామని ఇకపై ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. వేల కోట్లకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఐదు డీఏలు విడుదల చేయడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. జేఏసీ సమావేశం అనంతరం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అక్టోబర్ 12వ తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రకటించారు. సెప్టెంబర్ 8 నుంచి 19వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా బస్సుయాత్ర ఉంటుందని ప్రకటించారు. అక్టోబర్ 12వ తేదీ చలో హైదరాబాద్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి 63 డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# త్వరలో మరిన్ని డీఐ పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి..

సచివాలయంలో మం త్రి సమీక్ష నిర్వహించారు. 2024 - 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రె స్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరిం చారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం (కుష ఃూషశశస షశషా) మెడిసిన్లుగా తేలాయని, సంబంధిత సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీ స్కాం

మొదటిపేజీ తరువాయి..

బాధితుల నుండి సుమారు 850 కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. పెట్టుబడులు అన్నీ సురక్షితంగా ఉంటాయని, స్టాక్ మార్కెట్‌లో పెట్టితే అధిక లాభాలు వస్తాయని మాయమాటలు చెప్పి డిపాజిటర్లను ఆకర్షించారు. పెట్టుబడిదారుల నుండి సేకరించిన డబ్బును నిజమైన పెట్టుబడులుగా మార్చకుండా, నకిలీ అకౌంట్లలోకి మళ్లించారు. స్టాక్ మార్కెట్‌లో బలమైన కంపెనీల ద్వారా లాభాలు వస్తాయని ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి మొత్తం మోసపూరిత కార్యకలాపమేనని అధికారులు ధృవీకరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఏవి సొల్యూషన్స్ డైరెక్టర్ గడ్డం వేణుగోపాల్ను పోలీసులు అరెస్ట్ చేశారు. అలాగే ఐఐటి క్యాపిటల్ టెక్నాలజీస్ ఎం.డి శ్రియస్ పాల్ను కూడా అదుపులోకి తీసుకున్నారు.

## సమాజహితం కోసం పరితపించిన రతన్ టాటా

మొదటిపేజీ తరువాయి..

ఉండాలని కృషి చేశాను. భవిష్యత్ అంతా ఐటీ- రంగానిదే అని గుర్తించాను. ప్రభుత్వ సరైన విధానాలు అవలంబిస్తే ఆదాయం, సంపద వస్తుందని చంద్రబాబు అన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలక వేదిక కానుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు.

# రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

**హైదరాబాద్-నీలగిరివార్త :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సెక్రటేరియట్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు.

# యూరియా కొరత తీర్చండి

- లేకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు హెచ్చరిక



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.

# ఢిల్లీ సీఎంపై వ్యక్తి దాడి!

- హస్తినలో అనూహ్య ఘటన
- సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
- సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు
- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్య మంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.



**నిందితుడు రాజ్‌కోట్ వాసి**

ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జి భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈ సందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది. మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు దిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి దిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం.



## మేడారం జాతరకు రూ.150 కోట్లు

**హైదరాబాద్- నీలగిరివార్త :** మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.



## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

**హైదరాబాద్ - నీలగిరివార్త :** తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు ఫీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకు కి సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అద్లూరి లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా ఇచ్చిన వారికే మద్దతు

మొదటిపేజీ తరువాయి..

తాము వ్యతి రేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరి గోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్య మంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందని అన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్చాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్‌డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర కమిటీ-.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం అన్నారు.

# జేపీసీకి జైలు నేతల బిల్లు!

మొదటిపేజీ తరువాయి..

రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30రోజులపాటు జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి..

విచారణ జరి పిన హైకోర్టు స్టేఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ఓఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందు పర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖా స్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు సాదా బైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

మొదటిపేజీ తరువాయి..

నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

మొదటిపేజీ తరువాయి..

పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
గురువారం 21.08.2025



## వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

డెంగ్యూ, డయేరియా లాంటి వ్యాధులు వ్యాపించకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తాడ్వాయి మండలం సంతాయిపేట గ్రామంలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి నిలువ ఉన్న నీటిని డబ్బాల నుండి కింద పారబోశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన అధిక వర్షాల వలన ఎక్కడపడితే అక్కడ నీరు నిల్వ ఉండే అవకాశం ఉన్నందున పంచాయతీ సిబ్బంది జాగ్రత్తగా నీరు నిలువ ఉన్న ప్రాంతాలను గుర్తించి నీరు బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీరు బయటకు వెళ్లే అవకాశం లేనిచోట ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయాలని, డ్రైనేజీలలో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, డెంగ్యూ, డయేరియా వంటి వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా అన్ని గ్రామ పంచాయతీలలో పకడ్బందీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, ఎంపీడీవో సాజిద్ అలీ, తాసిల్దార్ శ్వేత, ఎంపీఓ సరిత రెడ్డి,మండల ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలం మెంగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మార్గం సాయిలు %ఔ% గ్రామ యూత్ నాయకులు భూమేష్ ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% "మదన్ మోహన్ గారి నాయకత్వంలో గత 30 ఏళ్లుగా చూడని అభివృద్ధి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కేవలం 20 నెలల్లోనే సాధ్యమైంది. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న మన నియోజకవర్గం. మేము కూడా భాగస్వాములు కావాలని, ప్రజల సేవలో మదన్ మోహన్ గారితో కలిసి పనిచేయాలని, అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపేట మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



## నేడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎస్ మాధవ్ పాడేరు రాక

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎస్ మాధవ్ నేడు అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కేంద్రంలో పర్యటనకు వస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతకుమారి విలేఖర్లకు తెలిపారు. ఆమె బుధవారం సాయంత్రం విలేఖర్లతో మాట్లాడుతూ... గురువారం ఉదయం 7:30 గంటలకు సాయి లాడ్జి లో టీ తాగుతూ ముచ్చట్లు, 10 గంటలకు అల్లూరి సీతారామరాజు, గం మల్లు దొర విగ్రహాలకు మూలమలవేసి నివలర్పిస్తారు,10: 30 గంటలకు మొదకొండమ్మా అమ్మ వారిని దర్శించుకొంటారని, 11గంటలకు అక్కడ నుంచి వి ఆర్ పంక్షన్ హాల్ వరకు ర్యాలీ ఉంటుందని, అనంతరం పార్టీ కేడర్, నాయకులు కార్యకర్తలతో సమావేశం ఉంటుందని,3: 30 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు ఉంటుందని,4: 30 గంటలకు మేధావులతో చర్చ ఉంటుందని అన్నారు. కావున రాష్ట్ర అధ్యక్షులు వారి పర్యటన విజయవంతం చేయాలనీ ఆమె పార్టీ కేడర్, నాయకులు కార్యకర్తలను కోరారు.

## ఆన్లైన్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరమునకు డిగ్రీ అడ్మిషన్ కొరకు, ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆన్లైన్లో ఓ ఎ యం డి సి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తెలిపారు. ఈనెల 20 నుంచి 26 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,అడ్మిషన్ల షెడ్యూలు ఆన్లైన్లో చూసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఉన్నత విద్యాశాఖవారు వివిధ కోర్సులలో మంజూరైన సీట్లు వివరములు తెలియజేశారు.బీఎస్సీ మేజర్ సబ్జెక్ట్ కెమిస్ట్రీ 40, బీఎస్సీ మేజర్ సబ్జెక్ట్ జువాలజీ 40, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మేజర్ సబ్జెక్ట్ 40, బీఎస్సీ మేజర్ సబ్జెక్టు ఫిజిక్స్ కంప్యూటర్ సైన్స్ 40, బిఏ ఎకనామిక్స్ మేజర్ సబ్జెక్టు 60, బీకాం కంప్యూటర్ అప్లికేషన్ మేజర్ సబ్జెక్టు 60, మొత్తం 280 సీట్లను కళాశాల విద్యాశాఖ అడ్మిషన్ల కొరకు అనుమతి జారీ చేసినట్టు తెలిపారు. విద్యార్థులు వారి ఒరిజినల్ రెండు సెట్ల జిరాక్స్ సర్టిఫికెట్లతో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అలాగే కళాశాలలో కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయబడునని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు అడ్మిషన్ల కళాశాల సమన్వయకర్త డాక్టర్ నారాయణమూర్తి-8247470250, డాక్టర్ మల్లిబాబు-9966545448 ఫోన్ నెంబర్లు సంప్రదించాలన్నారు.




## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పించడం జరిగినది అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల లేసి నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడినారు.
ఈ సందర్భంగా 18 సంవత్సరాలకు ఓటు హక్కు అని కంప్యూటర్ రంగంలో కూడా యువతను ముందుకు తీసుకురావాలని ఎన్నో గొప్ప గొప్ప కార్యక్రమాలు చేపట్టిన మహా నాయకుడు అదే విధంగా ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్లరాజు, కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు చాట్ల రాజేశ్వర్, బట్టు మోహన్, జమీల్, చింతల రవీందర్ గౌడ్, పాత శివ కృష్ణమూర్తి, తేజపు ప్రసాద్, జొన్నల నర్సింలు, లడ్డు, అన్వర్ హైమద్, షేరు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, గోసంగి సత్యం, పున్న రాజేశ్వర్ మాజీ గ్రంధాలయం చైర్మన్, భూమని బాలరాజ్, అజీజ్, అతిక్, కిరణ్, లక్కపతిని గంగాధర్, సలీం, యూనోస్, సిద్ధికి, జమీల్, హరికిషన్ గౌడ్, దోమకొండ శ్రీనివాస్,సిరాజుద్దీన్, పెద్ది శ్రీనివాస్, లింగపూర్ ప్రసాద్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయలో కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలంలో అన్నదేవరపేట, గజ్జరం, మలకపల్లి, రావూరుపాడు, పోచవరం, వేగేశ్వరపురం గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ. 4,32,974/- ల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బుధవారం అందజేసిన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని చెన్నా సత్యనారాయణ సిద్ది దుర్గాప్రసాద్ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## చిట్టీల పేరుతో 2 కోట్లకు టోకరా!?

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తిరుగుడు మెట్ట గ్రామం లో చిట్టీల వేస్తూ కిరణ వ్యాపారం చేస్తున్న బెల్లంకొండ సత్యనారాయణ అనే వ్యక్తి భార్య తో సహా పరారయ్యారు.
దీనితో తిరుగుడు మెట్ట గ్రామం లో చిన్న పెద్ద కుటుంబాల జనం లబో దిబొ మంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పోలీస్ లు గ్రామానికి రావటం, తమ డబ్బులు దాచుకున్న వారు గగ్గోలుపెడుతూ రోడ్డెక్కటం మొత్తం మీద గ్రామం అంతా గంధర గోళం గా మారింది.ఆడపిల్ల పెళ్ళికిని ఒకరు కొడుకు ఉద్యోగానికి మరొకరు ముసలి వయసులో భరోసాగా ఉంటుందని ఇంకొకరు చెల్లెలును కాపారానికి పంపటానికి ఒక అన్న,వడ్డీ వస్తుందని కొంత మంది ఒకరికి తెలియకుండా ఒకరు బెల్లంకొండ సత్యనారాయణకు అప్పులిచ్చామని, చిట్టి పాడుకున్నా డబ్బునివ్వలేదని పలువురు మహిళలు సైతం వాపోతున్నారు.పరారైన బెల్లంకొండ తో భార్య కూడా వెళ్లిపోయిందని, బాకీల వాళ్ళు వేధిస్తున్నారని భయం తో వూరు వదిలి వెళ్లిపోతున్నట్లు, ఒక ఉత్తరం వ్రాసి వెళ్లిపోయారని తెలుస్తోంది.ఇంటి తాళం వేసి ఉందని ఇంట్లోకి వెళితే మరికొన్ని విషయాలు తేలిసే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఊరువదిలి పోయిన బెల్లం కొండ సత్యనారాయణకు ఇద్దరు కుమారులుండగా ఒకరు లండన్, మరొకరు హైద్రాబాద్ లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిసింది అని పలువురు అభిప్రాయాలు పరుస్తున్నారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. బాధితులు తో మాట్లాడారు.



## ఎల్లారెడ్డి బస్ డిపో కల నెరవేరుస్తా కేకేవై నేషనల్ హైవే వచ్చేటట్లు కృషి చేస్తున్న

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**



ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో ముగ్గురు గైనకాలజిస్ట్ లను పేదల కోసం నియమించాను. ఇతర నియోజకవర్గాలకు పదివేల ఇల్లులు కేటాయిస్తే ఎల్లారెడ్డి నియోజకవర్గనికి కేటాయించేలా రాజీలేని పోరాటం చేసి ప్రజలకు ఇల్లులు మంజూరు చేయడం జరిగింది. నియోజకవర్గం ప్రజలు తనకు దేవుళ్ళని వారి కోసం ఎంతైనా కృషి చేస్తానని తెలియజేశారు. సదాశివనగర్ మండల్ లో 250 కోట్ల ప్రవేట్ పెట్టుబడులు తీసుకొచ్చి 2000 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తా. మెదక్ ఎల్లారెడ్డి జాతీయ రహదారి ఫోర్ వేగా తొందరగా నిర్మాణం జరగడానికి కృషి చేశాను కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదను మోహన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి పట్టణానికి బస్ డిపో అతి త్వరలో వస్తుందని కానీ కొందరు ఎల్లారెడ్డికి అది సమీపంలో రెండు డిపోలు ఉన్నాయని నివేదికలు పంపి ఎల్లారెడ్డి బస్ డిపో కాకుండా అడ్డుకుంటున్నారని ఇది దురదృష్టకరమని తెలియజేశారు. అంతే కాకుండా హైవే కార్యరూపం దాల్చడానికి నిరంతరం కృషి చేస్తున్నానని స్థానిక ఎంపీతో కేంద్ర మంత్రివర్యులు నితిన్ గట్కారితో మాట్లాడానని నిరంతరం కృషి చేస్తున్నానని తెలియజేశారు. సదాశివ్ నగర్ మండల్ లో 250 కోట్ల ప్రవేట్ పెట్టుబడులు ద్వారా మిల్లు వస్తుందని తద్వారా 2000 మందికి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఏర్పడిన నుండి ఇప్పటిదాకా ఇలాంటి ప్రాజెక్టులు రాలేవని ఇప్పుడు ఇలాంటి వాటికోసం నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. అంతేకాకుండా ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలే తనకు దేవుళ్ళని తాను ఎవరికి భయపడను తెలియజేశారు.

## లారీ ఓనర్స్ ల సమస్యలను పరిష్కరిస్తా అధ్యక్షులు రాచూరి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

పంగిడి లారీ యాజమాన్య సమస్యలను పరిష్కరిస్తా శ్రీ దుర్గా భవాని టిప్పర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాచూరి శ్రీనివాస్ అన్నారు . బుధవారం దొమ్మేరు గ్రామ సమీపంలో ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శ్రీ దుర్గా భవాని టిప్పర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. గౌరవ అధ్యక్షులు ఉప్పులూరు వెంకట ఫణి కృష్ణ రావు బెజవాడ వెంకటేశ్వరరావు చౌటుపల్లి సాంబశివరావు ముఖ్య అతిథిగా దేవరపల్లి యూనిట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ వెంకటరమణ కొవ్వూరు రూరల్ సీఐ విజయబాబు కొవ్వూరు పట్టణ సీఐ విశ్వం రూరల్ ఎస్సై శ్రీహరి హాజరై ప్రమాణ స్వీకారం లో పాల్గొన్నారు. వేద మంత్రాల మధ్య నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. రెండు సంవత్సరాల కాల పరిమితికి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రెసిడెంట్ రాచూరి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ మడిచర్ల వెంకటేష్ సెక్రెటరీ పాపోలు వీర వెంకట సత్యనారాయణ జాయింట్ సెక్రెటరీ దార్ల నాగ లక్ష్మి ప్రసాద్, ట్రెజరరీ వీరాబత్తుల మణికంఠ, సభ్యులుగా ఆరు గొలును సత్యనారాయణ, వనచర్ల మోహన్, భీమడోలు శ్రీకాంత్, చెరుకు అయ్యప్ప, గోండేపల్లి సత్యనారాయణ, వెత్సా శేషగిరి సలహాదారుడు పెరుగు సాంబశివరావు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. వీరికి హాజరైన ముఖ్య అతిథులు లారీ ఓనర్స్ అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రెసిడెంట్ రాచూరి శ్రీనివాస్ మాట్లాడుతూ లారీ ఓనర్ అసోసియేషన్ కి సొంత భవనం నిర్మించడానికి తన వంతు కృషి చేస్తానని లారీ యజమానుల సమస్యలను పరిష్కరిస్తానని ఏమైనా సమస్యలు ఉంటే కార్యవర్గానికి తెలియజేయాలని యూనియన్ మీటింగ్ కి ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి దేవరపల్లి పంగిడి లారీ ఓనర్స్ హాజరయ్యారు.




## ప్రజా నాయకుడు రాజీవ్ గాంధీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి సందర్భంగా కొవ్వూరు పట్టణం నందు రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ మరియు పిసిసి కోఆప్షన్ సభ్యు లు శాఖ పుల్లారావు బీసీ నాయకులు తమ్మిశెట్టి శ్రీనివాసు రాజీవ్ గాంధీ అభిమానులు సూరకాసుల గోవిందు బాబు నాని బాబు పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రజా నాయకులని వారి తల్లి ఇందిరా గాంధీ ఈ దేశం కొరకు ప్రాణాలను విడిచి ఉన్నారు అని యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించి గ్రామ అభివృద్ధికి కేంద్రం నుండి నేరుగా నిధులను విడుదల చేసి గ్రామాలు అభివృద్ధి చెందడానికి నిరుద్యోగులకు రాజీవ్ గాంధీ ఎంతోకృషి చేశారన్నారు.

నీలగిరివార్త
సంపాదకీయం

# పేదలపక్షపాతి... జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందు కంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధాన మంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్య నాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్ ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది. ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అను కూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయ వాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహా దారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయ మూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చి లో గోవా తొలి లోకా యుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరించారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్ర వాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళా శాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను పరిరక్షించడంలో భాగంగా... న్యాయ మూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించి పోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన పాత్ర

## మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్



**న్యూఢిల్లీ,ఆగస్ట్20నీలగిరి వార్త**

మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదురులేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి – అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గురుభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్ర పతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గుర య్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉండేవారు. ఇలా మురళీ మనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్య నాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉపరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్య నాయుడు ఆవేదన చెందారు. తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడ తారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్ నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూ హ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్‌ఎస్ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్ట పడుతున్న ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు. ఈ క్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉప రాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్‌ఎస్‌ఎస్ బలంగా తనముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా అయితే తనకు నచ్చిన, నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసు కున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీల కమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న వారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పు డున్న పరిస్థితులు వేరు. ఇప్పు డున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివార్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాలంటే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్‌ఎస్‌ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయసులో ఆర్‌ఎస్‌ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహాయకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అననట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ- చేసిన కోయం బత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ ఆడ్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతా ల్లోనూ బాంబులు పేలి 85 మంది మరణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల ఆడ్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకు స్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావండతో కోయం బత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్ర వాదులు ఆ ప్రాంతాన్ని ఎంచు కున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధా కృష్ణన్ అఖండ మెజారిటీ తో గెలిచారు. ఈ క్రమంలో పరిణా మాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్‌ఎస్‌ఎస్ ముందు న్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్‌ఎస్ ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శిం చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోదీ తన ప్రసంగంలో ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం పని చేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.

# శ్రీవాణి దర్శన వేళలు మారుస్తున్నాం

### -ఎఐ ద్వారా రెండుగంటల్లోనే దర్శనం-విఐపి దర్శనాలను 8నుంచి 8-30కి ముగిస్తాం

### -అన్యమతస్థులు ఉంటే విఆర్‌ఎస్ ద్వారా పంపిస్తాం-టిటిడిపై భూమన పనికట్టుకుని దుష్ప్రచారం

### -టూరిజం పేరుతో రోజా టిక్కెట్లు అమ్ముకున్నారు-మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

**తిరుపతి,ఆగష్టు20నీలగిరి వార్త**

ఏఐ ద్వారా భక్తులకు రెండు గంటల్లో శ్రీవారి దర్శనానికి చర్యలు తీసు కుంటున్నామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. శ్రీవాణి దర్శన సమయాల వేళలు మారుస్తాం. ఉదయం టికెట్లు- తీసుకుని సాయంత్రం దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం. గతంలో వీఐపీ దర్శనం ఉదయం 10 గంటలకు ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీఐపీ దర్శనాలు ఉదయం 8 నుంచి 8.30గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. టిటిడిలో పనిచేసే అన్యమత సిబ్బందిని మరో విభాగానికి బదిలీ చేసేందుకు, వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ కింద పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్యమత ప్రచారంలో పాల్గొంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడ కూడదని తీసుకున్న చర్యలతో సత్ఫలితాలు వస్తున్నాయి. తిరుమల వచ్చి జగన్, భారతి ప్రసాదాలు తింటారా? తిరుమలలో తప్పు చేస్తే మాట్లాడాలి.. లేని పోని విమర్శలు సరికాదు. జగన్ మోహన్ రెడ్డి, భారతి రెడ్డి ఎప్పుడైనా తిరుపతికి వచ్చి శ్రీవారికి తలనీలాలు ఇచ్చారా..? వేంకటేశ్వర స్వామి వారి ప్రసాదం తిన్నారా..? అని ప్రశ్నల వర్షం కురి పించారు. హిందూ ధర్మం అంటే వారికి పడదని.. అందుకే దాడులు చేస్తున్నారని.. వారు దాడులు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అని నిలదీశారు. తాము తప్పు చేస్తే చెప్పాలి కానీ ఇలా నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. మీరు ఎవరితో అయినా పెట్టుకోండి తనతో పెట్టుకోవద్దని హెచ్చరించారు. తన మీద దాడి చేయండి.. కానీ వెంకటేశ్వర స్వామిని అడ్డం పెట్టుకొని అసత్య ప్రచారం చేయొద్దని హితవు పలికారు. వైసీపీ నేత భూమాన కరుణాకర్ రెడ్డి అవినీతి సామ్రాట్, డెకాయిట్ అని ఆరోపించారు. రూ.1600 వందల కోట్లు -టెండర్లు ఇచ్చి పది శాతం పర్సెంట్ తీసుకున్నారని బీఆర్ నాయుడు విమర్శించారు. వైకాపా నేతలు అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. భూమన కరుణాకర్‌రెడ్డి పనిగట్టుకుని తిరుమలపై దుష్ప్రచారం చేస్తున్నారు. కరుణాకర్‌రెడ్డి అవినీతి చిట్టా అంతా నా దగ్గర ఉంది. సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి ఎవరెవరికి ఎన్ని టికెట్లు ఇచ్చారో నాకు తెలుసు. రోజా టూరిజం ముసుగులో ఒక్కో దర్శన టికెట్ రూ.5వేలకు అమ్ముకున్నారు. తిరుమలలో ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా? అని బీఆర్ నాయుడు సవాల్ విసిరారు. సీఎం చంద్ర బాబు ఆదేశాల మేరకు ఒంటి మిట్టలో అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసా గుతోంది. ఒంటి మిట్టలో అన్నదానం కోసం రూ.4కోట్లు- కేటాయించాం. గత పాలనలో 12 మంది వైకాపా వర్గీయులకు తిరుమలలో హోటళు ఇచ్చారు. గతంలో హోటళ్ల కేటాయింపు మాఫియాలా తయారైంది. ప్రస్తుతం ఈ-టెండర్ల ద్వారా హోటళ్లు కేటాయించాం. తిరుమలలో త్వరలో కొత్త క్యాంటీన్లు ప్రారం భిస్తాం. శ్రీవారి దర్శనాలు, ప్రసాదాల విషయంలో సైబర్ మోసాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు సైబర్ సెక్యూరిటీ- ల్యాబ్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాం. ఏడాది కాలంలో 30వేల నకిలీ వెబ్‌సైట్లను క్రాష్ చేశాం. భద్రతా చర్యల్లో భాగంగా అలిపిరిలో స్కానర్లు అప్‌డేట్ చేస్తున్నాం.బర్డ్ ఆసుపత్రి విస్తరణపై దృష్టి సారించామని నాయుడు తెలిపారు. టిటిడి పరిధిలోని 90శాతం అటవీ ప్రాంతాన్ని మరింత పెంచేందుకు ప్రయత్నిస్తున్నాం. తిరుమల కల్యాణకట్టలో అత్యాధునిక పరికరాలు వాడేలా చర్యలు తీసు కుంటున్నాం. తీర ప్రాంతాల్లో మత మార్పిడులు ఎక్కువగా జరుగుతున్నాయి. మత మార్పిడులు జరగకుండా ఆలయాలు నిర్మించాలని నిర్ణయించాం. దేశ వ్యాప్తంగా ఇప్పటికే 320 ఆలయాలు నిర్మించాం. మరో 500 నుంచి వెయ్యి ఆలయాలు నిర్మిం చాలని, ప్రతి రాష్ట్రంలో వేంకటేశ్వర స్వామి ఆలయం ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. టిటిడి అనుబంధ ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం 9 రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు ఉన్నాయి. ఆలయాల విష యమై మిగిలిన రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాశాం. మిగతా రాష్ట్రాలు భూమి ఇవ్వగానే ఆలయాల నిర్మాణం చేపడతామని అన్నారు.

# త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీ

### - నకిలీ మందుల అమ్మకాలపై కఠిన ర్యలు

### - వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**హైదరాబాద్,ఆగష్టు20నీలగిరి వార్త**

త్వరలో మరిన్ని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను మంజూరు చేసి, రిక్రూట్ చేస్తామని తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. ఈ పోస్టుల భర్తీతో తద్వారా డ్రగ్ కంట్రోల్ అథారిటీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. డ్రగ్ కంట్రోల్ అథారిటీ- అధికారులతో ఇవా(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో మంత్రి దామోదర్ రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. 2024 - 2025లో డీసీఏ వర్క్ ప్రోగ్రెస్‌ను మంత్రికి డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం వివరించారు. 2024లో 25,939 తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన 4142 సంస్థలపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. 2025లో జనవరి నుంచి జూలై నెల వరకు 16,481 తనిఖీలు చేశామని, నిబంధనలు ఉల్లంఘించిన 2827 సంస్థలపై చర్యలు తీసుకున్నామని వివరించారు. 2024 జనవరి నుంచి 2025 జులై వరకు 7200 మందుల శాంపిల్స్‌ను పరిక్షించగా, అందులో 186 నాసిరకం మెడిసిన్లుగా తేలా యని, సంబంధిత సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని తెలిపారు. సుమారు 700 కేసులు బుక్ చేశామని, ప్రతి కేసులోనూ దోషులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను తెలంగాణ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఆదేశించారు. జనాలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తూ, మెడిసిన్ అమ్మకాలు జరుపుతున్న కంపెనీలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హుకుం జారీ చేశారు. స్పూరియస్, నాట్ స్టాండర్డ్ డ్రగ్స్ తయారు చేస్తున్న ఫార్మా కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు, అమ్మకదారులపై కఠినంగా వ్యవహరించాలని నిర్ధేశించారు. మెడిసిన్ అనేది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశమని, ఈ విషయంలో ఎలాంటి ఉపేక్ష పనికిరాదని హెచ్చరించారు. పదే పదే నిబంధనలు ఉల్లఘింస్తున్న సంస్థలను చట్టప్రకారం పర్మినెంట్‌గా మూసి వేయాలని ఆదేశించారు నకిలీ, నిషేధిత మందుల తయారీ, అమ్మకం దారులపై అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని మంత్రి దామోదర్ రాజ నర్సింహ దిశానిర్ధేశం చేశారు. మెడిసిన్‌ను ఆహార పదార్థాలుగా చూపిస్తూ, వాటి తయారీ, అమ్మకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసు కోవాలని నిర్ధేశించారు. యాంటి బయాటిక్ రెసిస్టెన్స్ అనేది పెద్ద ముప్పుగా పరిణమిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించి యాంటిబయాటిక్స్ అమ్మ కాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. డాక్టర్ల ప్రిస్కిప్షన్ లేకుండా మత్తు ప్రేరేపిత మెడిసిన్ అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఏ డీజీని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. డ్రగ్ -టె-స్టింగ్ ల్యాబ్ అప్‌గ్రేడేషన్ పనుల్లో వేగం పెంచాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మందులు, క్వాలిటీ- ఫుడ్ అందించే విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు.

# ఈవీఎంలతో ప్రభుత్వానికి.. వికలాంగుల విలువ తెలుసునా..?

**వికలాంగుల పింఛన్లో కూడా " రాజకీయ లొల్లి "..?**

**వికలాంగులుగా పుట్టడమే వారు చేసుకున్న పాపమా..?**

**అర్థం లేని ఆలోచనతో " రీవెరిఫికేషన్ " నాటకీయమేనా..?**

**దివ్యాంగుల పింఛన్ల రద్దు పై ఆగ్రహించిన "పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్..?**

**బాధితులకు అండగా మేమున్నాం అంటున్న ప్రకాశంజిల్లా అధ్యక్షులు "షేక్ మక్బూల్ భాష"..**

**ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థ ఎన్నికల్లో సెగ మొదలు..?**

ఒంగోలు బ్యూరో ఇంఛార్జ్ : నీలగిరి వార్త

"పుట్టుకతోనే అంగ వైకల్యం కొందరి దైతే,విధి ఆడిన ఆటలో ఓడి అంగవైకల్యం పొందిన వారు మరికొందరు".ఒక పక్క వారిని విభిన్న ప్రతిభావంతులని ప్రశంసిస్తూనే,మరో పక్క వారి పింఛన్లను రద్దు చేసి,వారి జీవితాలను జవాబు లేని ప్రశ్నగా మిగిల్చారని ప్రకాశం జిల్లా "పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్" అధ్యక్షులు "మక్బూల్ భాష" ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో నాయకులు వీరికి ఇచ్చిన హామీలతో పొంగిపోయి కొండంత ఆశతో మీకు ఓట్లు వేసి గెలిపిస్తే,మీరు గెలిచి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీరిని చిన్నచూపు చూసి రీవెరిఫికేషన్ అనే సాకుతో వారి పింఛన్లు తొలగించి వారి నోట్లో మట్టి కొట్టడం ఎంతవరకు న్యాయమో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు.రాష్ట్రవ్యాప్తంగా తొలగించిన వికలాంగ పింఛన్లు నూటికి నూరుశాతం అర్హత కలిగి ఉన్నవేనని,అర్హత లేని అధికారులను ఎన్డీయే కూటమి ప్రభుత్వం వారు నియమించి అర్హత కలిగిన దివ్యాంగుల పింఛన్లను రద్దు చేపించిన ఎన్డీయే కూటమి ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు. గతంలో అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వం వారు జారీ



చేసిన "సదరం" సర్టిఫికెట్ల ఆధారంగానే అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు ప్రతి నెలా మంజూరు చేయడం జరుగుతుందని,అర్థం లేని ఆలోచనతో రీవెరిఫికేషన్ అనే కార్యక్రమాన్ని ఎన్డీయే కూటమి ప్రభుత్వం చేపట్టి అన్ని అర్హతలు ఉన్నా కూడా దివ్యాంగులపై పక్షపాత బుద్ధిని చూపి వారి పింఛన్లు రద్దు చేసి దివ్యాంగులకు అన్యాయం చేసిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం పై అసహనం వ్యక్తం చేశారు. అలాగే రద్దు చేసిన పింఛన్లను మళ్లీ రీవెరిఫికేషన్ చేస్తామని చెప్పడం సరైన పద్ధతి కాదని, నిజంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి దివ్యాంగుల పట్ల చిత్తశుద్ధి ఉంటే తమ ద్వారా తప్పు జరిగిందని, ఆ తప్పును సరిదిద్దుకుంటామని మీడియా ముఖంగా ప్రజలకు తెలియజేసిన తర్వాతే రీవెరిఫికేషన్ జరిపించాలని, లేదంటే రద్దు చేసిన దివ్యాంగుల పింఛన్లను యధావిధిగా ఈ సెప్టెంబర్ నెల నుండి కొనసాగించాలని, అలా చేయలేని పక్షంలో "పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్"తరఫున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్"ప్రకాశం జిల్లా అధ్యక్షులు " షేక్ మక్బూల్ బాషా" హెచ్చరించారు

## జైలుకెళ్తే పదవి ఊస్ట్ ప్రజాప్రతినిధులపై కేంద్రం కొత్త చట్టం

**తీవ్రమైన కేసుల్లో అరెస్ట్ అయితే పదవి కోల్పోయేలా కొత్త బిల్లు**

**ప్రధాని, సీఎంలు, మంత్రులకు వర్తించనున్న నిబంధన**

**వరుసగా 30 రోజులు జైల్లో ఉంటే పదవి ఆటోమేటిక్‌గా రద్దు**

**కనీసం ఐదేళ్ల శిక్ష పడే కేసులకు ఈ చట్టం వర్తింపు**

**పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టనున్న హోం మంత్రి అమిత్ షా**

నీలగిరి వార్త ఆగస్టు 20 హైదరాబాద్

తీవ్రమైన క్రిమినల్ కేసుల్లో అరెస్టయి జైలుకు వెళ్లే ప్రజాప్రతినిధుల పదవులకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు ఎవరైనా సరే.. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులు జైల్లో ఉంటే, వారి పదవి వాటంతట అదే రద్దయ్యేలా కొత్త బిల్లును రూపొందించింది. ఈ కీలక బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు.

ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం, ఒక ప్రజాప్రతినిధి కోర్టులో దోషిగా తేలితేనే పదవిని కోల్పోతారు. అయితే, ప్రతిపాదిత కొత్త చట్టం ప్రకారం కనీసం ఐదేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉన్న కేసులో అరెస్ట్ అయి, వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే.. 31వ రోజున వారు స్వయంగా రాజీనామా చేయాలి లేదా వారి పదవి ఆటోమేటిక్‌గా రద్దవుతుంది. హత్య, భారీ అవినీతి వంటి తీవ్రమైన నేరాలు ఈ చట్టం పరిధిలోకి వస్తాయి. ఈ చట్టం కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 75, 164, 239%ూూ% లకు సవరణలు చేయనున్నారు. గతేడాది ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన సీఎం అరవింద్ కేజ్రీవాల్, దాదాపు ఆరు నెలల పాటు జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరోధించేందుకే ఈ కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులు ప్రభుత్వ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా అరెస్ట్‌కు ముందే రాజీనామా చేస్తుంటారు. ఈ బిల్లుతో పాటు, కేంద్రపాలిత ప్రాంతాల (సవరణ) బిల్లు 2025, జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు 2025లను కూడా సభ ముందుకు తీసుకురానున్నారు. ఈ బిల్లులను పార్లమెంటరీ కమిటీకి పంపే అవకాశం ఉంది. కాగా, ప్రభుత్వం తీసుకువస్తున్న ఈ కొత్త చట్టంపై విపక్షాలు ఇంకా స్పందించలేదు. తమ వ్యూహాన్ని చర్చించేందుకు ఈ రోజు ఉదయం సమావేశం కావాలని నిర్ణయించాయి.

## దొమ్మటికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

నీలగిరి వార్త ప్రతినిధి టి రాజగోపాల్

నీలగిరి వార్త ఆగస్టు 20 హైదరాబాద్ పిసిసీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు దొమ్మటి సాంబయ్యను యూత్ కాంగ్రెస్ పరకాల నియోజవర్గ ఉపాధ్యక్షుడు మచ్చ రాజేష్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పాడి వివేక్ రెడ్డి,శనిరపు రాజేంద్ర ప్రసాద్ సాజన్ మంగళపల్లి చందు యూత్ కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ నాయకులు మాదాసు సృజన్ కుమార్ శనిగరపు లెనిన్ లు హనుమకొండ భవాని నగర్ లో కలిసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పుట్టినరోజు సందర్భంగా పూల బోకే అందించి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజా నేతగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సాంబయ్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరినట్లు తెలిపారు.



## రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన

**నవాబుపేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య**

నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ దగ్గర మాజీ ప్రధాని , భారత రత్నా స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించిన లిమేడిపల్లి వెంకటయ్య రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. .. నవాబుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య. గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడం తోపాటు మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని గుర్తుచేశారు. చిన్న వయస్సులోనే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. ఆనాడు రాజీవ్ గాంధీ చేసిన కృషితోనే ఐటీ అభివృద్ధి చెందింద న్నారు

దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవలకే అంకితమైందన్నారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంక రెడ్డి నరసింహారెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్ ,ఎన్ ఎస్ యు ఐ టిప్పు సుల్తాన్ ఎండి యూసుఫ్ ,మల్లేశం, యాదగిరి, శ్రీనివాస్, భుజంగం , ఎక్మామిడి గ్రామ అధ్యక్షులు బర్ల ప్రభు, ఎకమామిడి యూత్ అధ్యక్షులు ముక్కుపరమేష్, పాండు, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## పొలం పిలుస్తుంది కార్యక్రమం

మార్కాపురం, ఆగష్టు 20,నీలగిరివార్త: ప్రతినిధి

బొందలపాడు, మాల్యవంతునిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయాధికారిని కే.బుజ్జి బాయ్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు కురిసిన వర్షానికి వరి పొలంలో నీరు నిల్వ లేకుండా చూడాలి అని తెలియజేశారు. పోషక పదార్థలోపనివారనకు నారు పెరుగుదలకు లీడర్ నీటికి 5 గ్రాముల 19:19:19 కలిపి పిచికారి చేయాలి. నాట్లు వేసే దశ నుంచి దుబ్బుదశలో ఉన్న పొలంలో వర్షాలకి ఆకు ఎండు తెగులు వచ్చే అవకాశం ఉంది. ఈ తెగులు నివారణకు ఎకరానికి 15 కిలోల పోటాష్ ఎరువు వేయాలి. పై పాటుగా 25-30 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ మరియు ఒక గ్రామ్ ప్లాన్టామైసిన్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి అని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 20



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మన దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించార ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు సైన్స్ ని ప్రోత్సహించారు టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు శాంతి ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి హుస్నాబాద్ ఎర్రోళ్ల చైతన్య యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ మండ సుమన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లెవేణి రాజు యాదవ్ బెజ్జంకి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సోమ ప్రశాంత్ కు డాక్టరేట్

నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 20:

నారాయణఖేడ్ సోమ విట్టల్ కొడుకు సోమ ప్రశాంత్ కు తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా హైదరాబాదులో నిర్వహించిన ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవ సమావేశంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. కాగా సోమ ప్రశాంత్ జెన్కోలో ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు. నారాయణఖేడ్ మారుమూల ప్రాంతానికి చెందిన సోమ ప్రశాంత్ పిహెచ్డి పూర్తి చేయడంతో ఇక్కడ విద్యావేత్తలు, టీచర్లు అతన్ని ప్రత్యేకంగా అభినందించడంతోపాటు యువత అతని స్ఫూర్తిగా తీసుకోని ఉన్నత చదువులు చదవాలని కోరుకుంటున్నారు.




## బదిలీలు పేరుతో పార్టీలు !!??

**విధులుకు డుమ్మా కొట్టిన వెటర్నరీ అధికారులు.**

**ఏ.డి. దినేష్ కుమార్ సాక్షిగా విధులకు డుమ్మా కొట్టిన వెటర్నరీ సిబ్బంది.**

చీడికాడ/కె.కోటపాడు నీలగిరి వార్త ప్రతినిధి

కె .కోటపాడు వెటర్నరీ పరిధిలో ఉన్న వెటర్నరీ సిబ్బంది అందరూ బుధవారం విధులకు డుమ్మా కొట్టి బదిలీల ఫెస్టివల్ పార్టీలు చేసుకోవడంపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న మండిపడ్డారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి వెటర్నరీ సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో లేకుండా బదిలీల పార్టీ అంటూ విధులకు డుమ్మా కొట్టడం పై రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారని దాసరి వెంకన్న విలేకరులకు తెలియజేశారు. ఈ సమస్యకు సంబంధించి వివరాల్లోకి వెళితే కె .కోటపాడు వెటర్నరీ పరిధి కె .కోటపాడు మండలం, దేవరాపల్లి మండలాలకు చెందిన సచివాలయాల్లో ఉన్న సుమారుగా 40 మంది ఏ .హెచ్. లు (ఆహాలు) , అలాగే రెండు మండలాలకు చెందిన ఐదుగురు వెటర్నరీ డాక్టర్స్ (వి. ఏ .యస్) గ్రామాల్లో రైతులకు అందుబాటులో లేకుండా సిబ్బంది బదిలీల ఫెస్టివల్ పార్టీలో సందడి చేసుకుంటున్నారని దాసరి వెంకన్న అన్నారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి కె .కోటపాడు వెటర్నరీ ఆసుపత్రి వద్ద ఏ.డి . డాక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో బదిలీల ఫెస్టివల్ పార్టీ నిర్వహించడంపై రైతులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని సందర్భంగా రెండు మండలాలకు వెటర్నరీ సిబ్బంది అంతా విధులకు గైరుహాజరు అవడం వలన రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని వెంకన్న అన్నారు. ఇలాంటి పార్టీలు సన్మానాలు విధులకు ఆటంకం కలవకుండా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. కొందరు రైతులు తుఫాను వల్ల ఇబ్బంది పడుతున్నారని , అదే విధంగా రైతులు వరి నాట్లు పనుల్లో బిజీగా ఉండడం వలన పశువులకు ఏ రకమైన అనారోగ్యం కలిగినా వెటర్నరీ సిబ్బంది అందుబాటులో లేకపోతే ఎలా అని వెంకన్న ప్రశ్నించారు. విధులకు డుమ్మా కొట్టి పార్టీలు, సన్మానాలు చేసుకుంటున్న వెటర్నరీ సిబ్బంది పైన మరియు డుమ్మా కి ప్రధాన కారణం అయిన ఏ.డి. డాక్టర్ దినేష్ కుమార్ పై సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని రైతులు, రైతు సంఘం నాయకులు మరియు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న డిమాండ్ చేశారు.



## మీకోసంలో ఫిర్యాదు ఇచ్చిన న్యాయం చేయరా! డ్వాక్రా మహిళల ఆవేదన

డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి



తీసుకున్న బ్యాంకు రుణానికి అప్పు తీర్చిన అప్పు ఉన్నట్లు బ్యాంకు సిబ్బంది నిర్ధారించడంపై న్యాయం చేయాలని కోరుతూ మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పిర్యాదు చేసిన న్యాయం జరగలేదని కించుమండ గ్రామానికి చెందిన దుర్గమ్మ డ్వాక్రా సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘం అధ్యక్షురాలు, కార్యదర్శి అమ్మి, సీతమ్మతోపాటు సభ్యులు వ్యక్తిగత ఖాతా పుస్తకాలతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కించుమండ ఎస్బీఐ బ్యాంకులో అప్పు తీసుకోవడం జరిగిందని, దశల వారిగా అప్పుతోపాటు పొదుపు చేసుకోవడం జరిగిందన్నారు. ఆసరా నగదు సంఘంలో పొదుపు కావడంతో రుణం తీరిపోయిందని బ్యాంకు సిబ్బంది, వెలుగు సిబ్బంది తెలిపారన్నారు. మరో ధపాగా మిగిలిన నగదును తీసుకోవడానికి తీర్మాణం చేసుకుని బ్యాంకుకు వెలితే సంఘంలో అప్పు ఉందని బ్యాంకు అధికారులు తెలిపారన్నారు. అప్పు తీసుకున్న ఖాతాతోపాటు, పొదుపు ఖాతాకు కాకుండా వేరే ఖాతాను చూపించి రుణం ఉన్నట్లు బ్యాంకు సిబ్బంది తెలపడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత ఖాతాలను స్తంభించడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. న్యాయం చేయాలని గత నెల 18న జిల్లా కేంద్రం పాడేరులో జరిగిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని, నెల రోజులు పూర్తవుతున్న న్యాయం జరగక ఆందోళన గురవుతున్నామని వారు పేర్కొన్నారు.

# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబం రాజీవ్ గాంధీ కుటుంబం

### - ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

దేశం కోసం మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లు తమ ప్రాణాలను అర్పించారని, ఉగ్రవాదుల తూటాలకు బలైపోయారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం జమ్మిగడ్డ సమీపంలో స్వర్గీయ మాజీ ప్రధాని,భారత రత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి. అంజద్ అలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారని అన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడని తెలిపారు.ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలన్న మహాత్మా గాంధీ మాటలను రాజీవ్ నిజం చేశారన్నారు. దేశంలో మహిళలకు స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించారని, పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి పేదల చేతిలో అధికారం పెట్టారని అన్నారు. దేశంలో యువకులకు రాజీవ్ ఒక స్పూర్తినిచ్చారని, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించారని తెలిపారు. రాష్ట్రం లో ప్రజా ప్రభుత్వంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, సూర్యాపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో పేదలకు 3500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనురాధ కిషన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్,చింతమల్ల రమేష్, బైరు శైలేందర్, నాగుల వాసు, అన్నమయ్య రాము,రుద్రంగి రాము, ఆలేటి మాణిక్యం, దివ్య,గుణగంటి వంశీ, అనంతుల యాదగిరి, గండూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవంలో భాగంగా మొక్కలు పంపిణీ

### వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### మొక్కలు పంపిణీ చేసిన ఎండి.అజీజ్ పాషా,జక్కుల మల్లయ్య

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ,వార్డులో బుధవారం జరిగిన వన మహోత్సవ సందర్భంగా మొక్కల పంపిణీ కార్యక్రమంలో వార్డు ప్రజలు మహిళలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మహ్మద్ అజీజ్ పాషా, హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల మల్లయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వన మహోత్సవ బృహత్తర కార్యక్రమంలో పాల్గొని ఇంటికొక మొక్కని నాటాలని అన్నారు.భవిష్యత్తు తరాలకి నీడను అందిస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని,పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని ఇట్టి మహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు,బెల్లంకొండ వెంకట నారాయణ, ఇట్టిమల్ల బెంజిమెన్, కోల్లపూడి యోహన్,పి.రామ్మూర్తి, కొత్తూరు క్రాంతి కుమార్, గుండా శ్రీనివాస్,18వ,వార్డు అధికారి సుధారాణి, ఆర్పి సుజాత, మల్లమ్మ,నాగమణి,వార్డు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతిభావంతులైన క్రీడాకారులకు డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానం

### - సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి కవిత బాబురావు

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా పాఠశాల ప్రవేశ పరీక్షలో భాగంగా హకీంపేట్,కరీంనగర్,అదిలాబాద్ లో నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా జిల్లా,రాష్ట్ర స్థాయి ఎంపికలో భాగంగా నిర్వహించిన అర్హత పరీక్షలలో సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

మొత్తం 320 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పోటీ పడగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని (తిలక్ నగర్,సుందరయ్య నగర్ కి చెందిన విద్యార్థులు)మొదటి దశలోనే అర్హత సాధించారు.రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలలో ఘన విజయం సాధించిన కోల్లపూడి శ్రీమాన్,పంగ శ్యామ్ కుమార్,కోల్లపూడి తమన లు పలువురు విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారు.వీరిని పలువురు పట్టణ ప్రజలు అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో హుజూర్ నగర్ పట్టణాన్ని మొదటి స్థాయిలో నిలిపి వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దగ్గుపాటి బాబురావు మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు,డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్,శిలం శ్రీను,నాగమణి,దంపతులు కోల్లపూడి చంటి,శ్రీనాథ్, సుజాత, పంగ నరసింహారావు,రమాదేవి,కొల్లపూడి శ్యామ్,నాగవేణి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ నాయక్ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొర్ర నాగరాజు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, మల్లేపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, మల్లేపల్లి మాజీ జెడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, కోల్ ముంతల్ పాడ్ మాజీ సర్పంచ్ రవి నాయక్, కోల్ ముంతల్ పహాడ్ మాజీ ఎంపీటీసీ మాడుగుల యాదగిరి, మల్లెపల్లి మండల మైనారిటీ అధ్యక్షులు మౌలానా, మల్లేపల్లి మున్నూరు కాపు అధ్యక్షులు కోట్ల జగదీష్, మల్లేపల్లి మండల బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, మల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, మల్లేపల్లి మాజీ వార్డ్ సభ్యులు బొడిగ శంకర్, మల్లెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి, బక్కులు, రవి, సురేష్, శంకర్, జెమ్లా, వస్త్రం, నరేష్, శంకర్, విటల్, పరమేష్, అభిషేక్, బద్దు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ గారి ఆదేశాల మేరకు కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న, స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి మాట్లాడుతూ మన దేశ అభివృద్ధికి ఆనాటి ప్రధాని రాజీవ్ గాంధీ గారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాని జమున మాధవరెడ్డి, ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటయ్య, పసునూరి యుగంధర్ రెడ్డి, కొందరు పహాడ్ మాజీ ఎంపిటిసి మాడుగుల యాదగిరి, జగదీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అఖిల భారత యాదవ మహాసభ విజయవంతం పట్ల కృతజ్ఞతలు

**దేవరకొండ నీలగిరి వార్త**

యాదవ సమాజం గర్వించదగ్గ రీతిలో, చారిత్రాత్మక రెజాంగ్ లా రాజ్ కలశ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తెలియజేస్తున్నానని ఆర్మీ జవాన్ జక్కుల సీనయ్య తెలిపారు.

ఈ నెల 09వ తేదీన ప్రారంభమై 19వ తేదీ వరకు సాగిన ఈ మహత్తర యాత్ర, మన యాదవ వీరుల త్యాగనిరతిని, దేశభక్తిని స్మరించుకోవడానికి ఒక గొప్ప అవకాశాన్ని కల్పించింది. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో మన సోదరులు, సోదరీమణులు, యువకులు మరియు పెద్దలు ఈ యాత్రలో ఉత్సాహంగా పాల్గొని, అపూర్వ స్వాగతం పలకడం మనందరి ఐక్యతకు, సంఘటిత శక్తికి ప్రబల నిదర్శనం. ఈ యాత్రకు లభించిన అద్భుతమైన స్పందన, మన సమాజంలో ఉన్న చైతన్యాన్ని మరియు మన వీర సైనికుల పట్ల ఉన్న గౌరవాన్ని స్పష్టం చేసింది. ఒక మాజీ సైనికునిగా, ఈ యాత్ర ద్వారా నాకు మరియు నా తోటి అమరవీరులైన ఆర్మీ సోదరులకు లభించిన గౌరవం చూసి నేను గర్వంతో పులకించిపోయాను.ఈ యాత్రను విజయవంతం చేయడానికి అహర్నిశలు శ్రమించిన అఖిల భారత యాదవ మహాసభ నాయకత్వానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.గౌరవనీయులైన: బద్దుల బాబూరావు యాదవ్ (జాతీయ సంరక్షకులు): మీ మార్గనిర్దేశం ఈ యాత్రకు వెన్నెముకగా నిలిచింది. శ్రీ ఆర్. లక్ష్మణ్ యాదవ్ గారు (జాతీయ ప్రధాన కార్యదర్శి): మీ సమన్వయం యాత్ర సాఫీగా సాగేందుకు దోహదపడింది. శ్రీ చింతల రవీంద్రనాథ్ యాదవ్ (తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు): రాష్ట్రంలో యాత్రకు మీరు అందించిన నాయకత్వం ప్రశంసనీయం.సి కిరణ్ కుమార్ యాదవ్, జాతీయ కో కన్వీనర్, రేజంగ్ల రజ్ కలశ యాత్ర కి మరియు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ (తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, యువజన విభాగం మరియు రాష్ట్ర కన్వీనర్, రేజంగ్లా కలశ యాత్ర ): మీ సారథ్యంలో యువశక్తిని ఏకతాటిపై నడిపి యాత్రను దిగ్విజయం చేశారు. వినోద్ కుమార్ యాదవ్ (తెలంగాణ రాష్ట్ర యువజన కార్యదర్శి): మీ కృషి మరియు పట్టుదల యాత్ర విజయంలో కీలక పాత్ర పోషించాయి యాదవ విజన్ సభ్యులైన జక్కుల రాజశేఖర్ నక్క మహేష్ కు మరియు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్క యాదవ సోదర సోదరీమణులకు ప్రత్యేక కృతజ్ఞతలు.అఖిల భారత యాదవ మహా సభ సభ్యులు అందరి సహకారం, మద్దతు భవిష్యత్తులో మరెన్నో మంచి కార్యక్రమాలకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నాను. మనమందరం కలిసికట్టుగా మన సమాజ అభ్యున్నతికి పాటుపడదాం.



# మహిళ పరస్పర సహాయ పొదుపు సంఘం నూతన కార్యవర్గం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

చోడవరం మహిళ పరస్పర సహాయ పొదుపు సంఘం నాకు బుధవారం ఏర్పాటు చేసిన మహాజనసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం చైర్ పర్సన్ గా లింగం పద్మావతి, బోర్డు డైరెక్టర్లు అధ్యక్షురాలుగా పుల్లేటి వరహాలమ్మ ఉపాధ్యక్షురాలుగా వరుగుబిల్లి హైమావతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మేరకు మహాజనసభలో నూతన కార్యవర్గం ఏర్పాటు ఆమోదాన్ని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. నూతన కార్యవర్గం మాట్లాడుతూ మహిళా సభ్యుల సంక్షేమానికి అభివృద్ధికి సంఘం తరపున శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ యువజన నాయకుడు పుల్లేటి వెంకటేష్ టౌన్ అధ్యక్షులు ఓరుగంటి నెహ్రూ బాబు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో చిట్టయ్యపాలెం కు చెందిన సేనాపతి కాసులమ్మకు ఇన్సూరెన్స్ సొమ్ము అందజేశారు.




# ఘనంగా సీతారామ చంద్ర స్వామి వారి మాస కళ్యాణం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో బుధవారం సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకంతో పాటు మాస కళ్యాణంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు, మందిర ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతి నెల స్వామి వారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అభిషేకంతో పాటు కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ధరూరి రాఘవాచార్యులు,మందిర కార్యదర్శి నకిరికంటి నాగరాజు, కోశాధికారి సోమా అశోక్, ఈగ వెంకటేశ్వర్లు, సోమా సుమన్, వీరవెల్లి రామ్మూర్తి, సోమా ధనుంజయ్, శీలా శంకర్, వనమా విద్యాసాగర్, గుండా శ్రీనివాస్, కొత్తా వెంకటేశ్వర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# పెదగూడ పంచాయతీ లో పోలం పిలుస్తోంది

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**



మండలంలోని పెదగూడ.,సారధి గ్రామాలలో రైతులు గ్రామ సర్పంచులు సమక్షం లో చేపట్టటం జరిగింది.ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం ఘన జీవామృతం ద్రవ జీవామృతం.వేప కషాయం తయారీ విధానం పై రైతులకి అవగాహన కలిగించటం జరిగింది.రైతులు వరి రాగి పసుపు వంటి పంటలలో ఏ విధంగా ఉపయోగించాలి అనేది వివరించటం జరిగింది.కొంత మంది రైతులు చేత ద్రవ జీవామృతం తయారు చేయించటం జరిగింది.అలాగే రైతులు దగ్గర వాళ్ళు వాడుతున్న పని ముట్లు.ఇవి కాకుండా రైతులకి కావలసిన పవర్ టిల్లర్లు.,తార్పలీన్లు ఎంత మంది రైతులకి కావాలి అనేది రైతులు వారిగా తీసుకోవటం జరిగింది.అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఇప్పటికీ బ్యాంకుల్లో రైతులకి డబ్బులు పడక పోయినట్లయితే వాళ్ళు రైతు సేవ కేంద్రాల పరిధి లో గల వ్యవసాయ సహాయకులు దగ్గరికి తమ ఆధార్ కార్డులు తీసుకొని వెళ్తే వాళ్ళకి ఎందుకు రావటం లేదు.తండ్రి పేర్లు మీద పొలం ఉండి.,పిల్లలు మ్యుటేషన్ చేయించు కోకుండా తమ ఆధార్ కార్డులు చనిపోయిన తండ్రులు పేరుకు లింక్ అయి ఉన్నాయి..ఇలా ఉన్న ప్రతి రైతుకు సచివాలయం లో ఉండే డిజిటల్ అసిస్టెంట్ దగ్గర అప్లికేషన్ పెట్టుకొని వీఆర్వో.,గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా కరెక్షన్ చేయించుకొని తహశీల్దార్ ద్వారా అప్డేట్ చేయించుకోవాలి..ఆప్పుడు మళ్ళీ గ్రీవెన్స్ నందు మన వ్యవసాయ సహాయకులు సరి చేసి పంపిస్తారు.,వాళ్ళందరికీ వెంటనే అన్నదాత సుఖీభవ డబ్బులు పడతాయి.,ఈ ప్రాసెస్ రైతులు అందరూ కంప్లీట్ చేసు.కోమని రైతులు వివరించటం జరుగుతుంది. ఈ పంట 2025., పంట వేసుకున్న ప్రతి రైతు.పంట నమోదు చేసుకోవాలి.ముఖ్యంగా వరి రాగులు వేసుకున్న రైతులు మీ వివరాలు వ్యవసాయ సహాయకులకి ఇస్తే వాళ్ళు ఆన్లైన్ లో ఎంటర్ చేస్తారు.,ఈ విధంగా రైతుకు కావలసిన మిగతా పథకాలు గురించి కూడా వివరించటం జరిగింది.,ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం మండల ఆర్గనైజర్ ఆనంద్ ఎఫ్ ఎస్( రైతు శాస్త్రవేత్త) వెంకటస్వామి ఎఫ్ పి ఓ నాగరాజు. సర్పంచ్.మండి బాబు రావు.,గ్రామ వ్యవసాయ సహాయకురాలు పెంటన్న రైతులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త ధర్నా ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీసుల ముందు ధర్నా

**దేవరకొండ నీలగిరి వార్త**

దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఆఫీసుల ముందు మధ్యాహ్నం భోజన సమయంలో ధర్నా నిర్వహించినట్లు ఎల్ఐసి ఏవోఐ సికింద్రాబాద్ డివిజన్ నాయకులు చంద్రవంక చిన్న రాములు ఎల్ఐసి ఏఓఐ దేవరకొండ అధ్యక్షులు కే రామన్ నాయకులు ఎం.పర్వత రెడ్డి తెలిపారు. బుధవారం దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి టి ఐ వయోపరిమితిని 69 నుండి 85 కు పెంచాలని, జిటిఐ ని 15 ఏళ్ల నుండి 25 ఏళ్లకు పెంచాలని , ఏజెంట్లకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, ఏజెంట్లు అందరికీ కనీస పెన్షన్ 10000 ఇవ్వాలని ,ఏజెంట్ లందరికీ మేడి క్లెయిమ్ సౌకర్యం కల్పించాలని, ధర్నాలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏవోఐ సికింద్రాబాద్ డివిజన్ నాయకులు చంద్రవంక చిన్న రామస్వామి, ఎల్ఐసి ఏవోఐ దేవరకొండ అధ్యక్షులు కే. రమణ, కార్యదర్శి ఎన్. వెంకటనారాయణ, ఆర్. మోతీలాల్, నాయకులు ఏం. పర్వత రెడ్డి, డి. పరంధాములు, ఎన్. రవికుమార్, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్, ఎల్ఐసి స్టాఫ్ యూనియన్ నాయకులు ఆర్బి నరేందర్ ,ఆంజనేయులు ,స్టాప్ సభ్యులు ఎల్ఐసి డివోస్ పాల్గొని ధర్నాకు సంఘీభావం తెలిపారు.




## అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

సమాజంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా ప్రభుత్వ అధికారుల దృష్టికి ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చే పత్రికా రిపోర్టర్స్ సమాజానికి ఫోర్త్ పిల్లర్ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేవరకొండ మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల స్థలాలను అందిస్తామని తెలిపారు పట్టణంలో గల జర్నలిస్టుల కోసం భవనాన్ని నిర్మించడానికి కృషి చేస్తానని తెలిపారు. గతం నుండి ఇప్పటివరకు తాను జర్నలిస్టులను గౌరవిస్తూ వారి వార్తలను స్వీకరిస్తూ దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్రను మరువలేనని తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వైయస్ కరుణాకర్ గౌరవ అధ్యక్షులు గాదేగిరిధర్ రావు లు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినామని తెలిపారు ఎమ్మెల్యే సైతం సానుకూలంగా స్పందించారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే సైతం సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలను చాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు సోదరులు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

### - మహంకాళి వెంకటేశ్వర్లు

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 21**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లాలో కల్వకుర్తిలో ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని కొంతమంది గుర్తు తెలియని విద్రోహ శక్తులు ధ్వంసం చేయడాన్ని మద్దిరాల మండలం ఆర్యవైశ్య సంఘం ఖండిస్తున్నామని తీర్మానం చేసినారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మహంకాళి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంఘవిద్రోహశక్తులను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దెబ్బకు దెబ్బ పరిష్కారం కాదని ఒక చెంప మీద కొడితే ఇంకొక చెంప చూపించాలని శాంతియుత మార్గంలో బ్రిటిష్ వారిని మన దేశం నుండి వెళ్లగొట్టి స్వాతంత్రాన్ని తెచ్చినటువంటి మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు అలాంటి మహనీయుని విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య దీనిని మద్దిరాల ఆర్యవైశ్య సంఘం ఖండిస్తున్నట్లు చెప్పారు ఇట్టి సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మదేవర బిక్షం బ్రహ్మదేవరా శ్రీనివాస్ జిల్లా కార్యదర్శులు మహంకాళి సూర్యనారాయణ తోట సురేష్ మద్దిరాల మండల ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు శ్రీరాం కుమార్ ప్రధాన కార్యదర్శి ఈగల లక్ష్మయ్య కోశాధికారి వంగపల్లి వెంకన్న వంగపల్లి ఉపేందర్ మహంకాళి రమేష్ నోముల మహేష్ మహంకాళి శ్రీనివాస్ మహంకాళి వీరేశం ఆమంచి సతీష్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహంకాళి అజయ్ కుమార్ మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ఎసిబికి పట్టుబడ్డ అటవీశాఖ ఉద్యోగి

**సూర్యాపేట,ఆగష్టు20నీలగిరి వార్త**

కోదాడలో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అటవీశాఖ ఉద్యోగి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. బుధవారం జరిగిన ఈ దాడులకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. కోదాడలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న వెంకన్న చెట్ల వ్యాపారి నుంచి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో ఏసీబీని ఆశ్రయించాడు బాధితుడు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రూ. 20 వేలు లంచం తీసుకుంటు-ండగా వెంకన్నను రెడ్ హ్యాండెడ్ గా పట్టు-కున్నారు. వెంకన్నను అదుపులోకి తీసుకున్న అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర ఆధ్వర్యంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు అధికారులు.

## గణేష్ మండపాల ఏర్పాటుకు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి

### గణేష్ ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపు కోవాలి

### సూర్యాపేట పట్టణ పోలీసుల అధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ శాంతి సమావేశం

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

గణేష్ ఉత్సవాల సమయంలో ప్రజలు, ఉత్సవ కమిటీలు, మరియు పోలీస్ శాఖ పరస్పర సహకారంతో శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని డిఎస్పి ప్రసన్న కుమార్ సూచించారు. గణేష్ ఉత్సవాలు అందరూ కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ, పోలీస్ శాఖకు సహకరించాలని అన్నారు. భద్రతా చర్యలు తీసుకోవడంలో మీ భాగస్వామ్యం ఎంతో ముఖ్యం అన్నారు. పోలీసు సూచనలు పాటించాలని కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులకు గణేష్ ఉత్సవాల అవగాహన సదస్సు నిర్వహించిన సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్న కుమార్,ఆర్ డివొ వేణుమాధవ్. సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత మరియు శాంతి పరిరక్షణకు సంబంధించి సూర్యాపేట పట్టణ కేంద్రంలో గల రవి మహల్ పంక్షన్ హాల్ నందు సూర్యాపేట పట్టణ, సూర్యాపేట రూరల్ పరిసర ప్రాంత గణేష్ ఉత్సవ కమిటీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్ డివొ వేణుమాధవ్, డిఎస్పి ప్రసన్న కుమార్ హాజరై మాట్లాడారు. ఆర్ డివొ మాట్లాడుతూ పట్టణంలో గణేష్ మండపాల ఏర్పాట్లు, నవరాత్రి ఉత్సవాలు నిర్వహణలో ప్రజలు, భక్తులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమన్వయంతో పని చేస్తున్నామని ప్రభుత్వపరంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. అన్ని రకాల అనుమతులు తీసుకోవాలని అన్నారు.

డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఉత్సవ కమిటీలకు సమావేశం నిర్వహించామని, మండపాల ఏర్పాటుకు కమిటీలు పూర్తి బాధ్యత వహించాలని, ప్రజలకు వాహనాలకు ఇబ్బంది కలిగెవిధంగా రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయవద్దని, డిజె లు, బాణాసంచా నిషేదం ఉన్నదని, వీటిని ఉపయోగించవద్దని, అన్ లైన్ ద్వారా పోలీసు అనుమతి తీసుకోవాలి, విద్యుత్ కోసం వినియోగించే తీగలు పరికరాలు నాణ్యమైనవి ఉండాలి, ఎలక్ట్రిసిటీ అనుమతి తీసుకోవాలని తెలిపారు, వివాదాస్పద స్థలం మండపాలు ఏర్పాటు చేయవద్దు. శబ్దకాలుష్యం కలిగించవద్దు. భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి,సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. మండపం వద్ద 24 గంటలు కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలి. ఇతరులను ఇబ్బందిపెట్టే విధంగా కించపరిచే విధంగా ప్రసంగాలు చేయొద్దు, భక్తి పాటలు మైకుల ద్వారా ప్రసారం చేయాలని, ఫైర్ సేఫ్టీ ఉంచుకోవాలి. సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేయవద్దని డిఎస్పి సూచించారు. అన్ని శాఖలతో పోలీస్ సిబ్బంది సమన్వయంగా పనిచేస్తామని సూచించారు. ఈ సమావేశం నందు ఆర్ డివొ వేణుమాధవ్, ఎంఆర్ వొ కృష్ణయ్య, ఎలక్ట్రిసిటీ ఇ ఇ, ఫైర్ అధికారి జానయ్య, మున్సిపల్, ఎక్సైజ్, ఫిషరిష్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్, ఉత్సవ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు, వెంకన్న, రమేష్, నరసింహ, రుక్మారావు, లింగయ్య, పాండురంగ చారి, పట్టణ సిఐ వెంకటయ్య, రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## గొనెగండ్లలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" ప్రచారం అట్టహాసం నిర్వహించడం జరిగింది

**నీలాగిరి వార్త ఆగస్టు 20**

గొనెగండ్ల, ఆగస్టు 20:ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారంటీ" ప్రచార కార్యక్రమం గొనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం రూపంలో ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్తుల నుండి లభించిన అద్భుతమైన స్పందనతో ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ ప్రచారాన్ని గొనెగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కె.వి.కృష్ణ రెడ్డి అధ్యక్షతన, గంజహళ్లి గ్రామ సర్పంచ్ రాముడు జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి టి.కె. ఇమ్రాన్ భాష ఆధ్వర్యంలో నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పాల్గొన్నారు. వారు ఇంటింటికి వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను వివరిస్తూ చైతన్యం కలిగించారు.

ప్రచారంలో భాగంగా ముఖ్యంగా ప్రజల సంక్షేమానికి సంబంధించిన పింఛన్ల కోతలు, అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన వంటి పథకాలపై అడ్డంకులు, విద్యార్థులపై భారం మోపిన నిర్ణయాలు, ఉపాధి హామీ పనుల తగ్గింపు, గృహహక్కుల రద్దు వంటి అంశాలను ప్రస్తావించారు. "ప్రజలకు మేలు చేసే ఏ సంక్షేమ పథకం ఈ కూటమి పాలనలో ముందుకు సాగడం లేదు. ఇచ్చిన హామీలు అన్నీ వంచనలుగానే మారాయి" అని కార్యకర్తలు ప్రజలకు వివరించారు.బిలి

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలకు పూర్తి హామీ ఉండేది. ప్రతి కుటుంబానికి నేరుగా లబ్ధి చేకూరేది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ, ఇచ్చిన హామీలను విస్మరిస్తోంది. బాబు పాలనలో మోసం తప్ప మరేమీ లేదని మళ్లీ మళ్లీ నిరూపితమవుతోంది. అందుకే ఈ 'బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ' ప్రచారం ద్వారా ప్రజల్లో మళ్లీ స్పష్టత తీసుకువస్తున్నాం" అని పేర్కొన్నారు.

ప్రచారంలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ%ా% జగన్ గ్యారంటీ = సంక్షేమ హామీ" అనే నినాదాలు మారుమ్రోగాయి. ఈ నినాదాలకు గ్రామస్థులు విశేషంగా స్పందించారు. గంజహళ్లి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం, కార్యకర్తలతో కలసి నినాదాలు గట్టిగా పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలు తమ సమస్యలను కూడా ఈ సందర్భంగా పార్టీ నాయకులతో పంచుకున్నారు. పెన్షన్లు తగ్గించడం వల్ల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యా పథకాల నిలిపివేత వల్ల విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపే పరిస్థితులు వస్తున్నాయని వారు వాపోయారు. ఈ సమస్యలను జాగ్రత్తగా విన్న నాయకులు, "ప్రజల పక్షాన ఎప్పటికీ నిలబడి పోరాడేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే. వైఎస్ జగన్ హయాంలో లాగా మళ్లీ సంక్షేమ పాలన రావడం ఖాయం" అని ధైర్యం చెప్పారు. ప్రచారం చివర్లో నాయకులు కార్యకర్తలకు మరింత ఉత్సాహం నింపుతూ, ఈ కార్యక్రమాన్ని గ్రామం నుంచి గ్రామానికి, ఇంటి నుంచి ఇంటికి విస్తరించి ప్రజల్లో స్పష్టత రాబట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బందెనవాజ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రహ్లాద్, నరసన్న, నాగేశ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మధ్యలమ్మ బోనాలు

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 20:**

పద్మశాలి కుల దేవత అయిన మధ్యలమ్మ బోనాల పండుగను బుధవారం గట్టుప్పల్ మండలం తెరటుపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా దేవాలయానికి వెళ్లారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యంగా బోనాలను సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులను తీర్చుకున్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారినీ ప్రార్థించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు కార్యదర్శి చిలుకూరు వెంకటేశం, వర్కాల అశోక్, సింగం వెంకటేశం, సామల రాముడు,అవ్వారి మార్కండేయ, చెరిపెల్లి వెంకటేశం,శ్రవణ్, అవ్వారిబావన ఋషి, వర్కాలపెంటయ్య, ఏ షాలయాదయ్య, చిలుకూరి మారయ్య, వర్కాల పెద్దులు, కంటాలబ్రహ్మయ్య, పోలోజు రవీందర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

### నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం

**హైదరాబాద్,ఆగష్టు20నీలగిరి వార్త**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

**హైదరాబాద్,ఆగష్టు20నీలగిరి వార్త**

తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు- పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

**హైదరాబాద్,ఆగష్టు20నీలగిరి వార్త**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ 16 గేట్లు ఎత్తివేత

**కామారెడ్డి,ఆగష్టు20నీలగిరి వార్త**

కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో 16 గేట్లను పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు- నీటిపారుదల శాఖ ఈఈ సాలోమన్ తెలిపారు. బుధవారం సాయంత్రానికి ఎగువ ప్రాంతాల నుంచి సాగర్‌లోకి 71,200 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో 12, 16, 20 గేట్లు-, 7, 8, 1 గేట్లను ఎత్తి 1,00600 క్యూసెక్కుల నీటిని మంజీరా నదిలోకి వదులుతున్నట్లు- చెప్పారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405 అడుగులు (17.802 టీ-ఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1403 అడుగులు (15.612 టీ-ఎంసీలు)గా నమోదు అయినట్లు- అధికారులు తెలిపారు.

# శ్వేతార్క గణపతి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల పాత్రికేయుల సమావేశం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు 2025 గణపతి నవరాత్రి ఉత్సవ కళ్యాణోత్సవ వేడుక పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది ఇందులో దేవాలయ వ్యవస్థాపక చర్మం అయినవోలు వెంకటేశ్వర శర్మ దేవాలయ వైదిక కార్యక్రమ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ దేవాలయ పరిపాల నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ మరియు దీక్ష గురు స్వాములు దేవులపల్లి సదానందం కమిటీల భాస్కరరావు దేవాలయం మేనేజర్ లక్క రవి అశిష్టమైన దుర్గం సుదీర్ తదితరులు పాల్గొని దేవాలయంలో జరిగే నవరాత్రి ఉత్సవాల వివరాలు వివరంగా తెలిపారు మరియు 16 రోజుల పాటుగా జరిగే ఈ ఒక నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేస్తామని తెలియజేశారు ప్రతిరోజు జరిగే వివిధ కార్యక్రమాలు మరియు అభిషేకాలు హెూమాలు ప్రత్యేక పూజలు జేష్ఠ దేవి పూజలు పూజలు తాంత్రిక పూజలు లక్ష గరిక పూజలు ఇత్యాది విశేషంగా జరుగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయ మిత్రులు పాల్గొనడం జరిగింది ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 6 తేదీ వరకు జరిగే ఈ యొక్క నవరాత్రులను విజయవంతం చేస్తామని తెలిపారు.




# ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం వరంగల్ నగరంలోని సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు.సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల ఎఫ్ ఆర్ సి హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషల పఠన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులు సక్రమంగా చదవకపోవడంపై సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోధన పద్ధతులను మార్చుకోవాలని, అందుకుగాను ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.

పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెను, వంటగదిని పరిశీలించారు. రోజువారి మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల నుండి భోజనం నాణ్యత పై ఫీడ్బ్యాక్ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, అందరూ విద్యార్థులు యూనిఫామ్ ధరించి పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. అధికారులచే నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదైనా లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న రెండు గదుల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని డీఈఓ ను ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# కాకతీయుల కాలం మైసమ్మ ఆలయం పునః నిర్మాణం

## శ్రావణమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గంగపుత్రులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఖిలా వరంగల్ మండలం పడమరకోట అగర్త సామ్రాజ్యంలో స్థాపించిన కట్ట మైసమ్మ ఆలయం శిధిలాస్థకు చేరుకుంది. గంగపుత్రుల ఆధ్వర్యంలో శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయాన్ని పునః ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గంగపుత్రుల నాయకులు మాట్లాడుతూ అగర్తల రాజ్యంలో నిత్యం పూజలు అందుకున్న మైసమ్మ ఆలయం అభివృద్ధికి నోచుకోక పోవడం అత్యంత బాధాకారం అన్నారు. ఆ కాలంలో రాజులూ యుద్ధాలకు వెళ్లేముందు కట్ట మైసమ్మకు బలులు ఇచ్చే అన్నావాయితీ ఉందని ఇప్పటికీ చరిత్ర చెబుతుందని అన్నారు. ఖిలా వరంగల్ కోటలో ఇలాంటి పురాతణమైన శివాలయాలు, అమ్మవారి ఆలయాలు, ఎన్నో ఉన్నాయని వాటిని ప్రభుత్వం చొరవ తీసుకుని అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు భక్తులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా కాకతీయుల కోట అభివృద్ధికి నోచుకోవడం లేదని పురావాస్తూ శాఖ శిధిలాస్థకు చేరిన ఆలయాలను గుర్తించి అభివృద్ధి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రంలో అనుమాస కుమారస్వామి, అనుమాస సత్యనారాయణ, గుడిబోయిన గణేష్, బైరి బాలరాజు, బైరి సతీష్, గుడిబోయిన రామకృష్ణ, బైరి సురేష్, తదితరుల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఓరుగల్లు లారీ యూనియన్ లో విభేదాలతో, కార్మికుల ఆవేదన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ లోని ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ లో అంతర్గత విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. యూనియన్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఫిరోజ్, అజ్మత్ లతో పాటు సర్వర్ పాషా, లక్ష్మణ్, పీటర్, యూసుఫ్ అనే వ్యక్తులు వర్తమాన కార్యవర్గం సాధారణ కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఓరుగల్లు లారీ యూనియన్ అసోసియేషన్ ఆరోపించింది.గొర్రెకుంట శివారులో జరిగిన మీడియా సమావేశంలో యూనియన్ అధ్యక్షుడు ఎండి షకిల్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్, ఇజిగిరి శంకర్ మరియు పలువురు సభ్యులు మాట్లాడుతూ, గతంలో ఫిరోజ్, అజ్మత్ యూనియన్ అధ్యక్షులుగా ఉన్నప్పుడు సుమారు రూ. 32 లక్షల కార్మికుల చిట్టి డబ్బులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ డబ్బుల గురించి లెక్క అడిగినందుకు, వారు రాజకీయ అండదండలతో తమను బెదిరిస్తున్నారని, అక్రమ కేసులు పెట్టిస్తున్నారని వాపోయారు. రాజకీయ జోక్యం, పోలీసుల వైఖరిపై ఆందోళన స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేరు చెప్పుకొని ఫిరోజ్, అజ్మత్ కార్మికులను మానసికంగా వేధిస్తున్నారని యూనియన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఇరువర్గాలతో మాట్లాడి, దుర్వినియోగం చేసిన డబ్బులకు లెక్క అప్పజెప్పాలని సూచించినా, వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. అంతేకాకుండా, పోలీసులు సైతం ఫిరోజ్, అజ్మత్ లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తమ ఫిర్యాదులను స్వీకరించడం లేదని ఆరోపించారు. లారీ కార్మికుల సమస్యకు రాజకీయ రంగు పులిమి, వారిని తీవ్ర గందరగోళానికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు.

150 మంది లారీ యజమానులకు తీవ్ర ఇబ్బందులు గొర్రెకుంటలోని లారీ పార్కింగ్ స్థలాన్ని ప్రస్తుత కమిటీ లీజుకు తీసుకున్నప్పటికీ, ఫిరోజ్, అజ్మత్ లు



అడ్డుకుంటున్నారని యూనియన్ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా, యూరియా లారీలను లోడింగ్ చేయనివ్వకుండా గోధుమల వద్ద అడ్డుకుంటున్నారని, దీని వల్ల దాదాపు 150 మంది లారీ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భయభ్రాంతులకు గురవుతున్నారని వివరించారు. లారీ కార్మికుల స్థలంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కార్మికులను మరింత ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జోక్యం కోరిన కార్మికులు ఈ పరిస్థితులన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని, 150 మంది లారీ కార్మికులకు అండగా నిలవాలని యూనియన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఫిరోజ్, అజ్మత్ ల ఆగడాలను అరికట్టి, కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో లారీ అసోసియేషన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా డైరెక్టర్ అభ్యర్థి కేడల పద్మ జనార్ధన్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదరించి గెలిపించండి వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు ను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని డైరెక్టర్ అభ్యర్థి కేడల పద్మ జనార్ధన్ అన్నారు. వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ పాలకవర్గానికి ఈనెల 21న (నేడు) జరగనున్న ఎన్నికలలో తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డైరెక్టర్ గా పోటీ చేస్తున్న కేడల పద్మ జనార్ధన్ ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నగరంలోని రంగశాయిపేట, శంభునిపేట, బీట్ బజార్, ఏనుమాముల ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు షేర్ హెూల్డర్స్, వాటాదారులను కలిసి తనకు కేటాయించిన బ్యాటరీ లైట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



# శ్రావణమాస చివరి బుధవారంన వైభవంగా బోనాల పండుగ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రావణమాసం శ్రీ పోచమ్మ బోనాలు చివరివారం కావడంతో 27వ డివిజన్లోని ముదిరాజులు అంగరంగ వైభవంగా స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గుట్ట కింది ప్రాంతంలోని ముదిరాజు వీధి, గుండ్రోల్ల వీధి, బండి వారి వీధి, చింతాకుల వాడ,నుండి ముదిరాజు కుల పెద్దలు చింతాకుల సునీల్, పద్మ, శ్రీనివాస్, గోపి, సిరబోయిన మహేష్, నర్ర రాజేష్, చెమల సాగర్ ,వెంకట్, రాజేందర్, నగేష్ల సారథ్యంలో మహిళలు బోనాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు, మహిళామణులు ధనలక్ష్మి, వాణి, స్వాతి, అరుణ, సునీత, మంజుల, కల్పన, లత, జ్యోతి, శైలజ, మౌనిక, కలమ్మ, శ్రీదేవి, సుజాత ,సరిత, విజయ, స్రవంతి, శోభా, రజిత, తదితరులు పాల్గొన్నారు.



# నిషేధిత నిలువంచిన గుట్కా ప్యాకెట్లను పట్టుకున్న ఇంతే జార్ గంజ్ పోలీసులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బుధవారం అనగా మధ్యాహ్నం రెండున్నర గంటలకు గొల్ల రమేష్ తండ్రి పేరు రాజయ్య వయసు 51 సంవత్సరాలు పెరిక నివాసము రామన్నపేట వరంగల్ అని అతడు 1,21,920 రూపాయల విలువ కలిగిన ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులతో రైల్వే స్టేషన్ వద్ద అనుమానస్పదకంగా తిరుగుతూ ఉండగా నమ్మదగిన సమాచారం మేరకు ఇంత జార్గంజి పోలీస్ వారు వెళ్లి అతడిని పట్టుకొని అతడి వద్ద ఉన్న పొగాకు ఉత్పత్తులు స్వాధీనపరచుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇందులో ఇన్స్పెక్టర్ ఎంఏ సుకూర్, సబ్ ఇన్స్పెక్టర్ లు %చీ%. వెంకటేశ్వర్లు , %+%. రోహిత్, %ూజం% మల్లయ్య, కే. రజనీకర్ లు పాల్గొన్నారు.




# వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల్లో

## - వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్యానల్ కే మద్దతు పలకాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ను వ్యవస్థాపక సభ్యులైన స్వర్గీయ భూపతి కృష్ణమూర్తి, ఈరసాని తోతం రెడ్డి, ఆకారం రాజ చెన్న విశ్వేశ్వరరావు కాక రామచంద్రమౌళి చే వరంగల్ వ్యాపార వర్గాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్థాపింప చేయడం జరిగినది. ఈ విధంగా 1994 సంవత్సరంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మెజారిటీ సభ్యుల భాగస్వామ్యంలో ఏర్పడిన అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు దినదినాభివృద్ధి చెందుతున్న విషయము వరంగల్ వాసులందరికీ తెలిసినదే. కావున ఈ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు యొక్క పాలకవర్గ సభ్యుల పదవుల కొరకు రేపు జరుగుతున్న ఈ ఎన్నికలలో చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యులకు వారి ప్యానెల్ కు వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఛాంబర్ లోని అన్ని సెక్షన్ల నుండి మద్దతు తెలుపుతున్నాము. కావున చాంబర్ సభ్యులను వారున్న ప్యానెల్ గెలుపు నకు సభ్యులందరూ సహకరించి వారి గెలుపునకు కృషి చేయగలరని కోరుచున్నాము.




# వినాయక చవితి వేడుకలలో విద్యుత్ జాగ్రత్తలు తప్పనిసరి - ముదిగొండ ఏఈ

**ముదిగొండ, నీలగిరి వార్త ఆగస్ట్ 20:**



వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి పండుగలు రానున్న వేళ భక్తులు ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ముదిగొండ మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) ప్రజలకు విద్యుత్ భద్రతపై సూచనలు జారీ చేశారు.మండపాల్లో విద్యుత్ కనెక్షన్ల కోసం తప్పనిసరిగా నాణ్యమైన వైర్లు, కేబుల్స్ ఉపయోగించాలని ఆయన తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. ప్రమాదకరంగా వేలాడుతున్న ఇంటర్నెట్, కేబుల్ టీవీ వైర్లు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.ఇంటర్నెట్, కేబుల్ టీవీ ఆపరేటర్లు తమ వైర్లను ఎత్తుగా కట్టి, విగ్రహాలు లేదా మనుషులకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలా చేయకపోతే వాటిని తొలగించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లు లేదా స్తంభాలు కనిపిస్తే వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్‌కి సమాచారం అందించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.పండుగలు ఆనందంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ విద్యుత్ భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉండాలని ముదిగొండ ఏఈ ప్రజలను కోరారు.

# అకాల వర్షాలకు ఇల్లు కూలిన నిర్వాసితులను పరామర్శించిన

## - 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాత గృహంలు కూలిపోతున్నందున అట్టి ఇంటిలో జీవనం కొనసాగిస్తున్న వారికి ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందజేసి ఇల్లు నిర్మించుకోవడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం మంజూరు చేయాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ప్రభుత్వాన్ని కోరినారు కరీమాబాదులోని కటిక వాడలో నివసిస్తున్న రాముల స్వరూప శ్రీనివాసుల పెంకుటి ల్లు మొత్తం కూలిపోయినది కూలిపోయిన సమయంలో ఇంట్లో ఎవరు లేదు కులవృత్తి చేసుకుంటూ జీవన కొనసాగిస్తున్న స్వరూప శ్రీనివాసుల ఇంటికి వెళ్లి ఇల్లు కూలిన పరిస్థితులను కార్పొరేటర్ మరుపల్ల రవి అడిగి తెలుసుకున్నారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ పాత గృహంలో నివసించే ప్రజలు వెంటనే తమ ఇళ్లను ఖాళీ చేయాలని కోరినారు నాయకులు రాముల బాబు ఉన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్లు జమచేయకుంటే వాహనం సీజ్

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వ్యక్తిగత వాహనాలపై పెండింగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లు వాహనదారులు చెల్లించని పక్షంలో వాహనాన్ని సీజ్ చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు హెచ్చరించారు. ఈ పెండింగ్ చలాన్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ కొరడాఝా లిపిస్తూ ఓ ప్రకటన చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోజు,రోజుకి పెరిగిపోతున్న వాహనాల సంఖ్యతో పాటు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికమవడంతో పోలీసులు తీసుకుంటున్న చర్యలను అతిక్రమించి వాహనదారులు వాహనాలను నడుపతున్నారు. దీనితో పోలీసులు ట్రాఫిక్ నిబందనలు అతిక్రమించిన వాహనదారులపై ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ విధానంలో పోలీసులు ట్రాఫిక్ జరిమానాలు విధించడం జరుగుతొంది. విధించిన ట్రాఫిక్ జరిమానాలను సైతం వాహనదారులు సకాలంలో జరిమానాలను చెల్లించకుండా అలసత్వం వహించడం ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 1,27,194 వాహనలపై మొత్తం 11,71,094 చలాన్లు పెండిరంగ్‌లో వుందగా, వీటి మొత్తం సూమారు 33 కోట్ల 28 లక్షల రూపాయల్లో మొత్తం వాహనదారులు చెల్లించాల్సి వుంది. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో 3,35,450 చలాన్లు, కాజీపేట ట్రాఫిక్ పరిధిలో 3,60,423, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 2,73,770 చలాన్లు పెండింగ్‌లో వున్నాయి. మిగితా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం2,01,451 చలాన్లు పెండింగ్ వున్నాయని. ప్రసుత్తం జరిమానాలు చెల్లించని వాహనాల సంబంధించిన పూర్తి వివరాలు పోలీస్ కంప్యూటర్ డాటా బెస్‌లో నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. పెండిరగ్ ట్రాఫిక్ చలాన్లను క్లియర్ చేసేందుకుగాను ఇకపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక తనీఖీలు నిర్వహించడం జరుగుతుందని. పోలీసుల తనిఖీ సమయాల్లో పెండిరగ్‌లో వున్న ట్రాఫిక్ చలాన్లను వాహనదారులు జమచేయాల్సి వుంటుందని. ఇకపై ఎవరైన పెండిరగ్ చలాన్లు చెల్లించకుండా రోడ్లపై వస్తే ప్రస్తుతం నగరంలో అన్ని కూడళ్ళల్లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లెట్ రికగ్నైషన్ కెమెరాల అధారంగా వాహనదారుడు ప్రయాణించే మార్గంలోని పోలీస్ ట్యాబ్‌లకు సమచారం వెళ్ళడం ద్వారా పోలీసులు మీ వాహనాలను రొడ్డుపై నిలిపివేసి జరిమానాలు క్లియర్




చేయడం జరుగుతుందని లేని పక్షంలో వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లకు తరిలించడం జరుగుతుందని, కావున వాహనదారులు తమ వాహనాలపై వున్న ట్రాఫిక్ జరిమానాలను త్వరితగతంగా చెల్లించాలని పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు.

# పోచమ్మతల్లికి వెండి తొడుగులు విరాళం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య-లక్ష్మి దంపతులు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష-శ్రీమాన్ దంపతులు, తమ అమ్మమ్మ వాళ్ళ గ్రామం అయిన హంటర్ రోడ్డు శాయంపేటలో, బస్వరాజు సారయ్య కుటుంబం తరపున హంటర్ రోడ్డు, శాయంపేటలో స్వయంభువుగా వెలసిన శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహానికి 5 కిలోల 250 గ్రాముల వెండితో తయారు చేసిన తొడుగులను బహుకరించారు. ఈ తొడుగులను రేపు, అంటే ఆగస్టు 21వ తేదీ ఉదయం 7 గంటలకు గ్రామస్థుల సమక్షంలో అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేసి అలంకరించనున్నారు. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో అందరు ఆయురారోగ్య సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పోచమ్మ తల్లి వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కటాక్షం పొందాలని కుటుంబ సభ్యులు భక్తులందరికీ విజ్ఞప్తి చేశారు.



# భద్రాచలం వద్ద ప్రమాదస్థాయిలో గోదావరి

భద్రాచలం,ఆగస్ట్20నీలగిరి వార్త

భద్రాచలం వద్ద గోదావరి ఉగ్ర రూపం దాల్చుతుంది. మొదట ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటి నీటి ప్రవాహం ఉంది. ప్రస్తుతం అక్కడ 43.5 అడుగుల నీటిమట్టం నమోదైంది. తెలంగాణాలోని లక్ష్మీ బ్యారేజ్ నుంచి 9.04 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో భద్రాచలానికి ఇన్ ఎ÷-లో పెరిగింది. దీంతో ప్రతి అరగంటకు అక్కడ ప్రవాహం పెరుగుతోంది. దీనికి తోడు ప్రాణహిత నుంచి వరద నీరు భారీగా చేరడంతో ఉదృతంగా మారింది. ఇదే సమయంలో ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద నీటి ప్రవాహం స్థిరంగా ఉంది. ప్రస్తుతం కాటన్ బ్యారేజ్ వద్ద 9.90 అడుగుల నీటి మట్టం నమోదైంది. బ్యారేజీకి చెందిన 175 గేట్లు- పైకి లేపి సముద్రంలోకి 7.40 లక్షల క్యూసెక్కులని విడుదల చేస్తున్నారు. సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ వద్ద కూడా నీటి ప్రవాహం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. లంక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు.

# కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం ఉధృతి

భూపాలపల్లి,ఆగస్ట్20నీలగిరి వార్త

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద పోటెత్తింది. ఇక్కడ 12.41 మీటర్ల మేర ప్రవాహం కొనసాగుతోంది. జ్ఞాన సరస్వతి, సాధారణ పుష్కర ఘాట్ల మెట్లపై నుంచి వరద ప్రవహిస్తోంది. త్రివేణి సంగమం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిలో వరద ప్రవాహం ఉండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# భారీ వర్షాలతో చెరువుకలు జలకళ అలుగు పోస్తున్న పలు జలాశయాలు

కామారెడ్డి,ఆగస్ట్20నీలగిరి వార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువులు నిండుకుండలా మారాయి. జిల్లాలోని 414 చెరువులు అలుగు పారుతున్నాయి. 15 రోజుల కిందటివరకు జిల్లాలోని ప్రాజెక్టులు, చెరువుల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో నీటి నిల్వలు లేవు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జలాశయాల్లోకి భారీగా నీళ్లు చేరాయి. ఎగువన ఉన్న సింగూర్, పోచారం ప్రాజెక్టుల నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 3 రోజులుగా భారీగా వరద వస్తోంది. నిజాంసాగర్ లో దాదాపు పూర్తిస్థాయిలో నీరు చేరింది. నిజాంసాగర్ ఫుల్ కెపాసిటీ- 17.8 టీ-ఎంసీలుకాగా ప్రస్తుతం 15.943 టీఎంసీల నీరు ఉంది. మంగళవారం సాయంత్రం వరకు ఇన్ ఫ్లో 80వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. మంగళవారం 16 గేట్లు- ఎత్తి 85 వేల క్యూసెక్కుల నీటిని మంజీరానదిలోకి వదిలారు. కౌలాస్ నాలా ప్రాజెక్టు కెపాసిటీ- 1.237 టీ-ఎంసీలకు గాను ప్రస్తుతం 1.164 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. 5 గేట్లు- ఎత్తి వరద నీటిని బయటకు వదిలారు. కళ్యాణి ప్రాజెక్ట్ లో పూర్తి నీటిమట్టం 409 మీటర్లు కాగా 408 మీటర్ల వరకు నీరుంది. సింగీతం రిజర్వాయర్ పూర్తిగా నిండింది. దీని పూర్తి మట్టం 416 మీటర్లు కాగా 416 మీటర్ల వరకు నీరు నిల్వ ఉంది. పోచారం, కళ్యాణి, కౌలాస్ సింగీతం రిజర్వాయర్ లు నిండాయి. వానకాలం, యాసంగి పంటలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందనుంది. జిల్లాలో మొత్తం 1,515 చెరువులు ఉండగా దాదాపు సగం చెరువులు నిండాయి. 173 చెరువుల్లో 25 శాతం వరకు నీరుండగా, 262 చెరువులు 25 నుంచి 50 శాతం వరకు వరకు నిండాయి. 356 చెరువుల్లో 50 నుంచి 70 శాతం వరకు, 260 చెరువుల్లో 75 నుంచి 100 శాతం వరకు నీళ్లు ఉన్నాయని ఇరిగేషన్ ఆఫీసర్లు చెప్తున్నారు. 414 చెరువులు అలుగుపారుతున్నాయి.

# గురువుకు శిష్యుల కన్నీటి వీడ్కోలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



అజ్ఞానమనే నిశీధిని, తన జ్ఞానంతో రూపుమాపి, జీవంలేని రాతిశిలలను శిల్పాలుగా మలచి, విద్యార్థుల భవిష్యత్తుకై బంగారు బాటలు వేసి, దారి మరలిన జీవితాలను బెత్తంతో సరిచేసి,నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్ది, అవతార పురుషులకు సైతం అసమాన్య ధర్మాన్ని ప్రభోధించి,ఉన్నత లక్షాలను సాధించటానికి ప్రేరణ కలిగించి, వృత్తికి న్యాయంచేసి శిష్యులను ప్రవృత్తిలో నిలిపిన కథానాయకుడు మ గురువు సుదర్శన్ చారి సార్ మీరు మ మధ్యలో లేరని వార్త జీర్ణించుకోలేనిది శిష్యులు కన్నీటి వీడ్కోలు పలికారు.

# వరుస చోరీల కేసులో నిందితుడు అరెస్టు - డి.ఎస్పీ శ్రావని

చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి సబ్ డివిజన్ చోడవరం మండలంలో తిమ్మనపాలెంలో ఈనెల 7 నుండి ఆగష్టు 18 వ తేది వరకు చోరీ కేసులో నిందితున్ని అరెస్ట్ చేసినట్టు అనకాపల్లి డిఎస్పి శ్రావణి తెలిపారు. బుధవారం చోడవరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొత్తం ఐదు ఇళ్లల్లో చోరీకు పాల్పడ్డ వ్యక్తిని చోడవరం పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసి అతడు నుండి నాలుగున్నర లక్షలు విలువ చేసే 4½ తులాల భంగారం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.ఈ నిందితుడు పై తెలిపిన ఊరులోనే వుంటూ ఇళ్ళలో అందరు పొలం పనికి వెళ్ళిన టైం లో ఇళ్ళల్లోకి వెళ్లి బంగారం దొంగతనం చేస్తున్నాడన్నారు. నిందితుడు చోడవరం మండలం తిమ్మన పాలెం గ్రామానికి చెందిన కన్నూరి విష్ణు మూర్తి (19) పరవాడలో గల ఒక ప్రైవేట్ కంపెనీలో హెల్పర్ గా పని చేస్తున్నాడన్నారు. చెడు వ్యసనాలకు బానిసై పనికి వెళ్లకుండా దొంగతనాలు చేస్తూ జలసాలు చేస్తున్నాడని తెలిపారు. అవకాశం చూసుకొని గ్రామంలో గల ఇళ్లల్లో చోరీలు చేస్తున్నాడని చెప్పారు. ఈ నెపజంలో అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన రావు పర్యవేక్షణలో, అనకాపల్లి సబ్ డివిజన్ డి ఎస్ పీ శ్రావని ఆధ్వర్యంలో, క్లూస్ టీం, ఐటీ కోర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో చోడవరం పోలీస్ ఇన్స్పెక్టర్ పీ. అప్పలరాజు వారి సిబ్బంది ఈ కేసు ఛేదించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా అనకాపల్లి డి ఎస్ పీ శ్రావని మాట్లాడుతూ... "ఇలాంటి సంఘటనలు ప్రజలలో భయం కలిగించకుండా, అప్రమత్తతతో ఉండాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం. నేరాలపై కఠినంగా వ్యవహరించడమే కాకుండా, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు."ఈ సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డి ఎస్ పీ శ్రావని , చోడవరం ఇన్స్పెక్టర్ అప్పలరాజు , సబ్ ఇన్స్పెక్టర్స్ నాగ కార్తీక్, జోగారావు లు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# సాదాబైనామాలపై స్టే ఎత్తివేత

## త్వరలోనే 4లక్షల సాదాబైనామాలపై నిర్ణయం

## మంత్రి పొంగులేటి వెల్లడి

హైదరాబాద్,ఆగష్టు20నీలగిరి వార్త

సాదా బైనామాలపై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది.. సాదా బైనామాలపై గతంలో విధించిన స్టే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది కోర్టు. హైకోర్టు తాజా నిర్ణయంతో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న తొమ్మిదిన్నర లక్షల దరఖాస్తులకు ఊరట లభించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబర్ 10 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించింది. ఆ తర్వాత సాదా బైనామాలపై స్టే విధించింది హైకోర్టు. సాదా బైనామాల అంశంపై బుధవారం విచారణ జరిపిన హైకోర్టు స్టే ఎత్తేస్తూ తీర్పు వెల్లడించింది. ఆర్ ఓ ఆర్ చట్టంలో సాదా బైనామా అంశాన్ని పొందుపర్చక పోవడంతో.. సుమారు తొమ్మిదిన్నర లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగులో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పుడు సాదాబైనామాలపై ఉన్న స్టే ఎత్తేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకోవడంతో గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులకు మోక్షం లభించనుంది. ఇదిలా ఉండగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సాదాబైనామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే 4 లక్షల సాదాబైనామాలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సమయంలో సాదాబైనామాలు క్లియర్ చేస్తామంటూ కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే సాదాబైనామాలపై హైకోర్టు స్టే ఉండటంతో ఈ అంశం పరిష్కారానికి ప్రభుత్వానికి ఇబ్బంది ఉండేది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సాదాబైనామాలను క్లియర్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని చెప్పాలి.

# వంచనగిరిలో వైభవంగా పోచమ్మ బోనాలు

## పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించిన మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సాయంత్రం తన స్వగ్రామమైన వంచనగిరిలో పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు దరువుల మధ్య గ్రామ ప్రజలతో కలసి వచ్చి అమ్మవారికి తన స్వహస్తాలతో బోనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను వైభవాన్ని బోనాలు జగద్వితం చేశాయని తెలిపారు. ప్రకృతిని తల్లిగా భావిస్తూ బోనాలతో అమ్మవార్లకు పండుగ చేసే ఆచారం దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు.



# రాజీవ్ వల్లే నేను మంత్రి స్థాయికి ఎదిగా

## ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే నేను లీడర్ గా నిలిచా

## వరంగల్ రాజీవ్ జయంతి వేడుకల్లో రాష్ట మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నాడు ఆయన హయాంలో స్థానిక సంస్థల్లో ఇచ్చిన రిజర్వేషన్ల వ్లలనే తాను ఈనాడు మంత్రి స్థాయికి ఎదిగానని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే తాను లీడర్ గా నిలిచానని అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని ఆయన ఈ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారని మంత్రి కొండా సురేఖ కొనియాడారు. దేశంలో పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటరును దేశానికి పరిచయం చేసిన మహనీయుడన్నారు. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా,సామాజికంగా తమ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ముందుకు తీసుకెళు తున్నమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు.



# పాఠశాల యజమాన్యం, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

ముంచంగిపుట్టు మండలం లబ్బూరు ఏకలవ్య పాఠశాల కనీస సౌకర్యాలు, భవనాలు పూర్తి కాకుండా విద్యార్థులను ఆ పాఠశాలలో తరలించి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న పాఠశాల యాజమాన్యం, ఆ సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు అనేకమార్లు అధికారులకు ప్రాధేయపడి అసంపూర్తి భవనాలకు విద్యార్థులను తరలించవద్దని చెప్పిన వినకుండా విద్యార్థులను లబ్బురు పాఠశాలకు తరలించడంతో అసంపూర్తి భవనాలు, వర్షాలు పడుతుండడంతో రూముల్లో నీరు కారిపోయి, నీరు లేక సకాలంలో భోజనాలు పెట్టక, వర్షపు నీరు సేకరించి వంటలు వండాలని, పాఠశాల యాజమాన్యం చెప్పినట్టు అర్థాకలతో విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారని తల్లితండ్రులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య సంఘానికి ఫిర్యాదు చేశారన్నారు. అసంపూర్తి భవనాలకు విద్యార్థులను తరలించి విద్యార్థులకు ఇబ్బందులు గురిచేస్తున్న, పాఠశాల యాజమాన్యం సంబంధిత అధికారులు పై చర్యలు తీసుకోవాలని, ఏకలవ్య పాఠశాల విషయాలు బయట చెప్పితే బాగుండదని విద్యార్థులకు భయభ్రాంతుల గురిచేస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం లక్ష్మణరావు పాల్గొన్నారు.



# కార్ల దొంగతనాల మోసాలకు పాల్పడిన నిందితుల పట్టివేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తేదీ 18.07.2025 రోజున ఉప్పల్వాయి ప్రశాంత్ గౌడ్ తండ్రి వెంకటేష్ గౌడ్ , గ్రామం కామారెడ్డి పిఎస్ మాచారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కేసు నమోదు చేసిన విషయం ఏమనగా ఇయాజ్ అను వ్యక్తి అతని అనుచరులైన మరో ఆరుగురు వ్యక్తులతో కలిసి ఫేస్బుక్ ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా కార్లు అమ్ముతామని నమ్మించి సెల్ఫ్ డ్రైవింగ్ కోసం కార్లను కిరాయికిచ్చే వ్యక్తుల నుండి కార్లు కిరాయికి తీసుకుని వాటి యొక్క నెంబర్ ప్లేట్ మార్చి ఫేక్ నెంబర్ ప్లేట్ పెట్టి కార్ల యొక్క ఒనర్ల పేరుతో డూప్లికేట్ ఆర్సి, డూప్లికేట్ ఆధార్ మరియు ఇతర కార్డులు తయారు చేసి కార్లను అమ్మి లక్షలలో డబ్బులు తీసుకుని మరల అట్టి కార్లను దొంగిలించి తిరిగి అట్టి కార్లను ఒనర్లకు ఇచ్చివేసి అమాయక ప్రజలను మోసం చేస్తూ ఫోన్ నెంబర్ లను మారుస్తూ తప్పించుకు తిరుగుతున్న ఏడుగురు వ్యక్తులు కలిగిన గ్యాంగ్ ను ఛేదించుటకు ఇట్టి కేసులో ఎస్పీ కామారెడ్డి ఉత్తర్వుల మేరకు ఏ ఎస్ పి కామారెడ్డి టీమ్ ను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతంగా చేసి పరారీలో ఉన్న ఆరుగురు నిందితులను పట్టుకొని కేసును ఛేదించినారు.

**నిందితుల వివరాలు:**

A1 మహమ్మద్ ఇయాజ్,A2 మహమ్మద్ జాహీద్ అలీ,A3 పృథ్వీ జగదీష్, A4 రాచర్ల శివకృష్ణ, A5 కర్ణకోట సాకేత్, A7 వేములమాడ వివేక్,A6. ఆలీ ( పరారీలో ఉన్నాడు)

**స్వాధీన పరచుకున్న సొత్తు వివరాలు:**

ఇనోవా కారు, ఒక ల్యాప్ టాప్, ఎర్తిగా కారు,10 మైక్రో సిమ్ కార్డులు,బాలెనో కారు, ఎంప్టీ చిప్ కార్డ్ లు, 15 మొబైల్ ఫోన్ లు,ఫోర్జరీ చేసిన ఆర్సి లు, కారు జిపిఎస్ పరికరము పై తెలిపిన వాటిని స్వాధీన పరచుకుని ఆరుగురు నిందితులను అరెస్ట్ చేయనైనది.

ఈ నేరస్తులు ఇంతకు ముందు 1) శంకర్పల్లి ,2) మంచాల ,3) అంబార్ పేట్ ,4) రామచంద్రపురం ,5) చందానగర్ ,6) మియాపూర్, 7) అత్తాపూర్ పోలీసు





స్టేషన్ కేసులలో నేరస్తులు గా ఉన్నారు. ఇట్టి కేసు దర్యాప్తులో పాల్గొని కేసుని చేధించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ.రామన్, మాచారెడ్డి ఎస్సై అనిల్, పిసి లు సుభాష్ రెడ్డి ,సిద్దిరాములు, శ్రీకాంత్, ఐటీ సెల్ హెచ్ సి శ్రీనివాస్ మరియు పిఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# తిప్పాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని తిప్పాపూర్‌లో వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి సమాచార విప్లవానికి బాటలు వేసిన దూరదృష్టి ఎప్పటికీ స్మరణీయమని పేర్కొన్నారు. యువతకు ఆయన ఆలోచనలు ప్రేరణనిస్తాయని ఆయన కలల భారతాన్ని సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమరయ్య చిలుక రమేష్ నామాల లక్ష్మీరాజు ఇప్పపుల అజయ్ పీర్ మహమ్మద్ నాగుల విష్ణు దుర్గం పరశురాం వస్తాది కృష్ణ సాబీర్ నాగుల మహేష్ తోటరాజు దాడి మల్లేశం ఇన్నారం సాగర్ కట్కూరి శ్రీనివాస్ ముప్పిడి శ్రీధర్ కోయల్ కారం మస్తాన్ వలి రజాక్ నరేష్ షాహిద్ ఇర్ఫాన్ సాబీర్ కూర దేవయ్య అంబాటి చందు సాయిని అంజయ్య, తదితరులు ఉన్నారు



# వేములవాడ రాజన్న ఆలయ 34 రోజుల హుండీ ఆదాయం

రూ.1 కోటి,97 లక్షల 54 వేల,588రూపాయలు.

మిశ్రమ బంగారం: 170 గ్రాములు మిశ్రమ వెండి: 10 కిలోల 300 గ్రాములు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం నందు బుధవారం రోజు హుండీ లెక్కింపు జరిగింది (1,97,54,588 రూపాయలు) హుండీ లెక్కింపు నందు వేములవాడ రాజన్న కార్యనిర్వహణాధికారి శ్రీమతి రాదాబాయి ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏఈఓలు పర్యవేక్షకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీఎఫ్ మహేందర్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మార్కెట్ కమిటీ పాలక వర్గం ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించరు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండిరాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ అతి చిన్న వయసులో భారత దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి అనేక సంస్కరణలు చేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అన్నారు యువకులే దేశానికి వెన్నుముక అని వారి ఓటు హక్కును 21 నుండి 18 సంవత్సరాల కుదించి యువకులను దేశ భవిష్యత్తు నాయకులను ఎన్నుకునే అవకాశం కల్పించారు ఐటీ రంగంలో అనేక సంస్కరణలు చేసి మొట్టమొదటగా ఐటీని భారతదేశానికి పరిచయం చేసి దేశ భవిష్యత్తును మరో స్థాయికి తీసుకెళ్లారు వ్యవసాయ రంగంలో కావచ్చు విద్యారంగంలో కావచ్చు ఉపాధి కల్పనలో కావచ్చు ఆయన చేసిన సంస్కరణలు నేటికి అలానే ఉన్నాయి అన్నారు వారి బాటలోనే నడుస్తూ వారి ఆశయాలను సాధిస్తాము అన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దత్త కుమార్ పాలకుర్తి పరశురాం వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్ షేక్ సాబీర్ చెరుకు శంకర్ కత్తి కనకయ్య స్రవంతి మానుపాటి పరశురాం చీకోట్టి నాగరాజు విద్యాసాగర్ సల్మాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# యువజన సంఘాల అధ్యక్షులు సోమినేని బాలు ఇప్పటికీ 57వ సారి రక్త దానం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**




రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు సోమినేని బాలు తలేసేమియ వ్యాధితో బాధపడుచున్న బాలునికి రక్త దానం చేసిన సోమినేని బాలు కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ హాస్పిటల్ లో తలసేమియా వ్యాధి తో బాధపడుచున్న ఎస్ కే సోయల్ 11 సంవత్సరాలు కామారెడ్డి జిల్లా సిరికొండ గ్రామానికి చెందిన ఇతను ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బి పాసిటివ్ బ్లడ్ ఉందని తెల్సి రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన సంఘాల అధ్యక్షులు సోమినేని బాలు ఇప్పటికీ 57వ సారీ రక్త దానం చేయడం పట్ల పలువురు అభినందనిచ్చారు

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ%శీ% చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు దేశంలో సాంకేతిక పరిజ్ఞానానికి నాంది పలికిన ఆధునిక భారత నిర్మాత యువతకు స్ఫూర్తి ప్రధాత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు పాటుపడాలని పేర్కొన్నారు.



# మహా గర్జన సభను విజయవంతం చెయ్యండి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ కేంద్రంలో నందీశ్వర ఫంక్షన్ హాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి విహెచ్ పి.ఎస్ (వికలాంగుల హక్కుల పోరాట సమితి ) మరియు అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ చేయూత పెన్షన్ల దారుల వృద్ధులు వికలాంగులు వితంతువుల బీడీ కార్మికుల నేత కార్మికులు గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే అందరూ సమస్త పెన్షన్ దారులు అందరికీ 2000, ఇచ్చేవారికి 4000, ఇస్తానని 4000, ఇచ్చేవారికి 6000, ఇస్తానని రక్తహీనతతో బాధపడుతున్న వారికి 15000, ఇస్తానని చెప్పి మోసం చేసినారు ప్రతిపక్షంలో ఉన్నవారు కూడా అడగకపోవడం సోషనీయ అంశం అందుకని ఉద్యమాల పితామహుడు పద్మశ్రీ మాదిగ పేదలకు పెన్షన్ అందరికీ పెన్షన్ పెంచాలని పోరాటం చేస్తున్నారు కావున సెప్టెంబర్ 09 నాడు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరుగు వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సభకు హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సభకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అవునూరి ప్రభాకర్ మాదిగ గుండ్రెడ్డి రాజు ఎలగందుల బిక్షపతి మాదిగ పీ హెచ్ పిఎస్ ( వికలాంగుల హక్కుల పోరాట సమితి) జిల్లా కన్వీనర్ సడిమెల శోభారాణి కోకన్వీనర్ సిహెచ్ పురుషోత్తమరావు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాదిగ కోనరావుపేట మండల అధ్యక్షుడు కొమ్ము రాజశేఖర్ మాదిగ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు సామనపల్లి బాలయ్య మాదిగ చందుర్తి మండల అధ్యక్షుడు తర్రే శంకరయ్య మాదిగ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు శరవింద మాదిగ బోయినపల్లి మండల కన్వీనర్ రమేష్ మాదిగ మరియు వివిధ మండలాల విహెచ్పిఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో అట్టహాసంగా కృష్ణాష్టమి వేడుకలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణంలో గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం అట్టహాసంగా జరిగాయి విద్యార్థులు చిన్నకృష్ణ గోపికల వేషధారణలో మెరిసి అందరినీ ఆకట్టుకున్నారు భక్తి గీతాలు సాంస్కృతిక నృత్యాలు నాటికలతో పాఠశాల ఆవరణం ఆధ్యాత్మిక వాతావరణంగా మారింది చిన్నారుల వేషధారణలు నృత్య ప్రదర్శనలు తల్లిదండ్రులను అలరించాయి ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు ఈ వేడుకలో ప్రిన్సిపాల్ హరి కిషన్ డైరెక్టర్ బూర శివ సాయి చరణ్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఇండో నేపాల్ లో కరాటే చాంపియన్షిప్ ఉప్పుల పవన్ రాజ్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



ఉప్పుల పవన్ రాజ్ ను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువా కప్పి సన్మానించారు

సరూర్ నగర్ ఇండొర్ స్టేడియంలో జరిగిన పోటీలో అండర్15 లో కతాస్ విభాగంలో గోల్డ్ మెడల్ స్పారింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ మరియు చాంపి యన్షిప్ గెలుపొందిన సందర్భంగా కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ఉప్పుల పవన్ రాజ్ ను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శాలువా కప్పి సన్మానించారు మరియు కరాటేలో మంచి ప్రతిభ కనబర్చి మెడల్స్ తిసుకురావలని ప్రభుత్వం నుంచి సహాయం అందించడం జరుగుతుంది అని చెప్పారు కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ దరక్షన్ వసిపియ కరాటే లో మంచి ప్రతిభ కనబర్చి మెడల్స్ తిసుకురావలని స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోయినేని బాలయ్య ప్రదాన కార్యదర్శి సోమినేని మహేష్ ఉపాధ్యక్షుడు ఉప్పుల దేవరాజు నామాల లక్ష్మీ రాజం వారాల శ్రీనివాస్ గోలి లక్ష్మి రాజం పాల్గొన్నారు.

# మాచారెడ్డి మండల అటవీశాఖ కార్యాలయం ముట్టడి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



అక్కపూర్ గ్రామానికి చెందిన 70 కుటుంబాలు ఈనెల 22వ తేదీన మాచారెడ్డి మండల అటవీశాఖ కార్యాలయం ముట్టడి చేస్తామన్న రైతులు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కపూర్ గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 22/1%ూ% లోగల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, తాత్కాలికంగా పంట పండించుకోవడానికి హక్కు పత్రాలు ఇవ్వాలని గ్రామానికి చెందిన రైతులు గడ్డం మధు, సంతోష్ కుమార్, చిన్న చంద్రం, రాజేందర్, దుర్గయ్య, నర్సవ్వ, బాల్ నర్సు, లక్ష్మీ, గంగమని ,ఎల్లయ్య అన్నారు, మా తాత ముత్తాతాల నుండి ఇదే సర్వే నెంబర్లో పంటలు పండించుకొని బతుకుతున్నామని, గత సంవత్సరం నుండి మండల ఫారెస్ట్ డిప్యూటీ ఆఫీసర్ రమేష్, బీట్ ఆఫీసర్లు మహేశ్వరి ,స్వప్న, చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోడు భూములకు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పట్టాలు ఇవ్వాలని చెప్పినప్పటికీ ఇవ్వడం లేదని కావాలని మమ్ములను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని దయచేసి జిల్లా కలెక్టర్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి చొరవ తీసుకొని మా భూములకు పట్టా పాసుబుక్ పత్రాలు ఇవ్వాలని వేడుకున్నారు, కావాలని మండల ఫారెస్ట్ డిప్యూటీ ఆఫీసర్ రమేష్, బీట్ ఆఫీసర్స్ మహేశ్వరి, సప్న చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు మాకు న్యాయం చేయగలరని వేడుకున్నారు. లేకపోతే ఈనెల 22 తేదీన మండల ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని డిమాండ్ చేశారు.



# వైస్ కెప్టెన్‌గా శుభమన్‌గిల్

## సంజూ శాంసన్ భవిష్యత్‌పై ప్రభావం

ముంబై,ఆగస్ట్20(ఆర్ఎన్ఎ): టీ-20 ప్రపంచ కప్ సంగ్రామానికి మరో ఆరు నెలలే సమయం. ఆలోగా ఆసియా కప్ బరిలో టీ-మ్ఇండియా జట్టు- ప్రకటన జరిగిపోయింది. కెప్టెన్ సూర్యకు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్ వచ్చాడు. ఇప్పుడందరి మదిలో ఓ ప్రశ్న మొదలైంది. వైస్ కెప్టెన్‌గా గిల్ రాక.. సంజుశాంసన్ భవిష్యత్తుకు ఏమైనా సమస్యగా మారనుందా? పంత్ లేని లోటు-ను సంజు పూరిస్తాడా? ఇటీవలే టెస్టు జట్టు సారథిగా ఎంపికైన శుభ్‌మన్ గిల్ మొదటి సిరీస్‌లోనే అదరగొట్టాడు. అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పుడు పొట్టి ఫార్మాట్‌లోనూ అక్షర్ పటేల్‌ను కాదని గిల్‌కే వైస్ కెప్టెన్సీ అప్పగిస్తూ బీసీసీఐ సెలక్షన్ కమిటీ- నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టెస్టు సారథిగా ఉన్న గిల్.. రాబోయే కాలంలో టీ-20, వన్డేలకూ నాయకత్వం వహించనున్నాడని క్రికెట్ వర్గాలు తెలిపాయి. వన్డే ప్రపంచకప్ 2027తోపాటు- లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్స్ బరిలోకి దిగే జట్టును నడిపించే అవకాశం ఉంది. ఇప్పుడిది ఓపెనర్, సీనియర్ ఆటగాడు సంజుశాంసన్‌కు కొత్త తలనొప్పి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు. ఆసియా కప్‌లో రాణించడంతోపాటు- ఇతర సమీకరణాలు కలిసి వస్తేనే 'వరల్డ్' కప్ జట్టులోనూ చోటు- దక్కేది. ఆసియా కప్ కోసం యశస్వి జైస్వాల్‌ను కాదని మరీ అభిషేక్ శర్మకు జోడీగా సంజును మేనేజ్‌మెంట్ తీసుకుంది. వికెట్ కీపర్ జాబితాలో ముందుంటాడు.

# ఆసియా కప్ ఎంపిక

## శ్రేయస్కు చోటు దక్క పోవడం అన్యాయం

### మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప



యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి టీ-20 ఫార్మాట్లో ఆసియా కప్ జరగనుంది. దీనికి సంబంధించి బీసీసీఐ 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు-ను మంగళవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్క్వాడ్‌లో శ్రేయస్ అయ్యర్‌కు చోటు- కల్పించకపోవడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప అన్నాడు. అయితే 2026లో జరగనున్న టీ-20 వరల్డ్‌కప్‌లో మాత్రం శ్రేయస్‌ను కచ్చితంగా ఆడించాలని సూచించాడు. టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు భారత్ 18 టీ-20 మ్యాచ్‌లు ఆడనుంది. టీ-మ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్ర వహించిన శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. కానీ అతడు త్వరలోనే జట్టులో స్థానం సొంతం చేసుకుంటాడు. ఎందుకంటే అతడికి ఆ అర్హత ఉంది. శ్రేయస్ కచ్చితంగా వరల్డ్ కప్ ఆడే జట్టు-లో ఉండాలని రాబిన్ ఉతప్ప పేర్కొన్నాడు. అయితే శ్రేయస్ అయ్యర్‌కు జట్టులో స్థానం దక్కకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడాడు. 'దీనిలో శ్రేయస్ తప్పు కానీ.. మా తప్పు కానీ లేదు. ఎందుకంటే మేం కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. అతడు తన అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు' అని అన్నాడు. అలాగే అభిషేక్ శర్మ ఆల్‌రౌండర్ నైపుణ్యం వల్ల యశస్వి జైస్వాల్‌ను కాదని అతణ్ని ఎంపిక చేశామని అగార్కర్ వివరించాడు. 2026లో జరగనున్న టీ-20 వరల్డ్ కప్ కంటే ముందు టీ-మ్ఇండియా.. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాతో పొట్టిఫార్మాట్లో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా టీ-మ్ఇండియా తరఫున డిసెంబర్ 2023లో ఆస్ట్రేలియాపై జరిగిన టీ-20 మ్యాచ్‌లో తలపడ్డాడు. ఆ మ్యాచ్‌లో అతడు హాఫ్ సెంచరీతో రాణించాడు. అప్పటి నుంచి అతడు టీ-20 జట్టు-కు ఎంపికవడం లేదు. దేశవాళీల్లో నిలకడగా రాణిస్తున్నప్పటికీ అతడికి అవకాశాలు రావడం లేదు.



# ఆసియా కప్‌పై అనుమానాలొద్దు

## కేంద్రం ఆదేశాల మేరకే బిసిసిఐ వెళుతుంది

### క్రికెటర్ సునీల్ గవాస్కర్

ఆసియా కప్ కోసం టీమ్ఇండియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. పాకిస్థాన్ కూడా ఇప్పటికే జట్టును వెల్లడించిన సంగతి తెలిసిందే. అయితే, భారత్ - పాక్ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అనేది ఇప్పటికీ అభిమానులకు అనుమానంగానే ఉంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌తో క్రికెట్ సంబంధాలనూ తెంచుకోవాలనే డిమాండ్లూ వచ్చాయి. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో పాక్‌తో భారత ఛాంపియన్స్ ఆడలేదు. ఇప్పుడు ఆసియా కప్‌లో ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఇందులో ఏ సంశయం వద్దని.. కేంద్ర ప్రభుత్వం ఏం చెబితే దానిని బీసీసీఐ, టీమ్ఇండియా ఫాలో అవుతుందని క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సూచించాడు. ఇలాంటప్పుడు ప్లేయర్లపై ఎవరూ విమర్శలు చేయొద్దని వ్యాఖ్యానించాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. దానిని అందరూ అనుసరించాలి. ఇందులో ఆటగాళ్లను విమర్శించకూడదు. బీసీసీఐ మాత్రం ప్రభుత్వం ఆదేశాలను పాటిస్తుంది. కాబట్టి, ఇదంతా కేంద్రంపై ఆధారపడి ఉంది. భారత ప్రభుత్వం నిర్ణయం మేరకే బీసీసీఐ ముందుకు వెళ్లాల్సిఉంటుందని గావస్కర్ స్పష్టంచేశాడు. ఆసియా కప్ కోసం ప్రకటించిన జట్టు- చాలా బాగుంది. లోతైన బ్యాటింగ్‌ను చూస్తే కుడి - ఎడమ కాంబినేషన్‌తో వైవిధ్యంగా ఉంది. ఇక సమతూకంతో ఎంపిక చేసిన బౌలింగ్ యూనిట్ కూడా సూపర్. ఇక శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ ఇవ్వడం మంచి నిర్ణయం. ఇప్పుడు ఉప సారథిగా నియమించడం వెనక పెద్ద ప్రణాళికే ఉంది. భవిష్యత్తులో టీ-20 సారథిగా ఎంపిక చేసే అవకాశం లేకపోలేదని గావస్కర్ వ్యాఖ్యానించాడు.



# యశస్వి జైలస్వాల్‌కు చోటు దక్కక పోవడం ఆశ్చర్యకరం

### - టీమిండియా స్పిన్నర్ అశ్విని రవిచంద్రన్

ఆసియా కప్ 2025 కోసం భారత టీ-20 జట్టు-ను ప్రకటించిన తర్వాత, సెలక్షన్ కమిటీ- నిర్ణయాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి ఎంపిక చేయకపోవడం టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఆశ్చర్యకరంగా ఉందని.. నిరాశ కలిగించిందని పేర్కొన్నాడు. జైస్వాల్‌ను ఇలా పక్కన పెట్టడం అన్యాయంగా అభిప్రాయపడ్డాడు. అద్భుతంగా ప్రదర్శిస్తున్న ఆటగాడికి ఇలాంటి అన్యాయం జరిగితే ఆటతీరును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆయన తెలిపాడు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ- శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా తీసుకుని జట్టు-లోకి తీసుకోగా.. జైస్వాల్‌ను జట్టు- నుంచి తప్పించింది. ఈ నిర్ణయం పై అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించారు. 'జట్టు- కోసం నిస్వార్థంగా ఆడే యువ ఆటగాడు జైస్వాల్. ఇలా తప్పించబడడం చాలా బాధాకరం. అతను తన వ్యక్తిగత రికార్డులను కంటే జట్టు-ను ముందుపెట్టే ఆటగాడు. ఇలాంటి నిర్ణయం వల్ల అతను జట్టు-కు కాకుండా.. తన వ్యక్తిగత విజయాల కోసం ఆడే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. జైస్వాల్ ప్రదర్శనను గురించి మాట్లాడే సమయంలో -టె-స్టు క్రికెట్‌లో అవకాశం ఇచ్చిన వెంటనే తన ప్రతిభను అందిపుచ్చుకున్నాడు. ఇటీ-వల భారత -టె-స్ట్ బ్యాటర్లలో అతను అత్యంత విజయవంతంగా నిలిచాడు. ఏ ఫార్మాట్‌లో అవకాశం ఇచ్చినా, అతను జట్టు-కు అత్యుత్తమంగా రాణించాడు. ఇంత మంచి ఆటగాడికి జట్టు-లో చోటు- ఇవ్వకపోవడం అర్థం కావడం లేదని అశ్విన్ పేర్కొన్నారు. టీ-20 ఫార్మాట్‌లో జైస్వాల్ 165 స్ట్రయిక్ రేట్‌తో ఆడుతున్నాడని, ఎప్పటికప్పుడు జట్టు-కు ప్రాధాన్యత ఇస్తున్నాడని అశ్విన్ చెప్పాడు. జైస్వాల్ వంటి ఆటగాళ్లు దొరకడం చాలా కష్టమైన విషయం. బంతిని బాదాల్సినప్పుడే కాదు.. కష్టం వచ్చినప్పుడు కూడా శక్తితో ఆడేందుకు ప్రయత్నిస్తాడని.. అలాంటి ఆటగాళ్లను ప్రోత్సహించడం కంటే, ఇలా పక్కన పెట్టడం అసంబద్ధమని అశ్విన్ పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల జైస్వాల్ మళ్లీ తన కెరీర్‌ను మొదటి నుంచి పునరుద్ధరించుకోవాల్సి వచ్చే పరిస్థితి వచ్చిందని అశ్విన్ చెప్పుకొచ్చాడు. గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించడం ప్రస్తుత టోర్నీ కోసమే కాకుండా.. భవిష్యత్ కెప్టెన్సీని దృష్టిలో పెట్టు-కొని తీసుకున్న నిర్ణయంగా అశ్విన్ చెప్పుకొచ్చాడు. సెలక్టర్లు శుభ్‌మాన్ గిల్‌ను భవిష్యత్ కెప్టెన్‌గా పరిగణించే అవకాశం ఉందని.. బహుశా అన్ని ఫార్మాట్‌లకు కెప్టెన్‌గా కనిపించొచ్చని.. అయితే, ప్రతి ఫార్మాట్‌లో ఒకే ఒక కెప్టెన్ ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్‌పై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందని అశ్విన్ తెలిపాడు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే గిల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించిన వెంటనే, సామ్సన్ స్థానానికి ముప్పు ఏర్పడిందని.. దీని అర్థం సంజు సామ్సన్ ఆడకపోవచ్చని.. శుభ్‌మాన్ గిల్ ఖచ్చితంగా ఆడుతాడని, ఓపెనర్‌గా వస్తాడని పేర్కొన్నారు. శామ్సన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని.. గతేడాది టీ-20ల్లో మూడు సెంచరీలు చేశాడని గుర్తు చేశారు.



# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు

## బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్

నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీక్రి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీక్రి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు.





బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.



## హరిహరవీరమల్లు

## ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్

పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు.

థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వెర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.



## సోషల్ మీడియా కామెట్స్ పట్టించుకోను

### పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు.

కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. -ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ- వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.

## బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు

భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు – 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు-, ఇంటర్వ్యూలు ఎ÷–లాన్ చేస్తున్నట్లు- సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది. ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా ఎ÷–లాన్స్ చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.



## ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్ అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక



హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.